APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



వైభవంగా యాదాద్రి బ్రహ్మోత్సవాలు

2 లో..

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రిక లో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | మంగళవారం | 24 ఫిబ్రవరి 2026 | సంపుటి : 17 | సంచిక : 168 | పేజీలు : 12 | వెల : 5/-

# జిల్లా జిల్లాకు కాంగ్రెస్‌కు భూములు!

- స్థలాల కేటాయింపుపై తెలంగాణ కేబినెట్ నిర్ణయం
- మార్చి 16వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు
- ఎల్ అండ్ టి నుంచి మెట్రో రైలు పూర్తి స్వాధీనం
- మెట్రో ప్రాజెక్టు విస్తరణకు తొలగనున్న అడ్డంకులు
- స్వాధీన ప్రక్రియ కు భట్టి ఆధ్వర్యంలో ఉపసంఘం
- మార్చి 31లోగా మెట్రో స్వాధీనం పూర్తికి నిర్ణయం
- డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా వైద్యవిధాన పరిషత్
- ఖమ్మం జిల్లాలో టిటిడి నిర్మాణాలకు 20 ఎకరాలు
- మహ-బాద్ జిల్లాలో జేఎన్‌టీయూకు 70 ఎకరాలు

**హైదరాబాద్, నీలగిరివార్త :**

హైదరాబాద్ మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి పూర్తిగా స్వాధీనం చేసుకో వాలని తెలంగాణ క్యాబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే దీనిపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. స్వాధీనం చేసుకునే ప్రక్రియను పర్యవేక్షించడానికి మంత్రి వర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని ఈ కమిటీలో మంత్రులు ఉత్తమ్‌కుమా ర్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు సభ్యులుగా ఉంటారు.. ఇకపోతే మార్చి 16 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. 30 వరకు ఈ సమావేశాలు జరుగుతాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించిన గవర్నర్ ప్రసంగం ఉంటుంది. 20న బడ్జెట్ ప్రవేశ పెడతారు. దీనికి కేబినేట్ ఆమోదం తెలిపింది. ఇకపోతే మెట్రోకు సంబంధిం



చ గత ఏడాది సూత్రప్రాయంగా జరిగిన ఒప్పందంలో రూ.2 వేల కోట్ల ఈక్విటీని ఏకమొత్తంగా ఎల్‌అండ్‌టీకి చెల్లించేలా.. రూ.13 వేల కోట్ల రుణాలను ప్రభుత్వం బదలాయించుకునేలా అవగాహనకొచ్చిన సంగతి తెలిసిందే. ఆ తర్వాతే స్వాధీన ప్రక్రియ మొదలైంది. మెట్రో ఆస్తులు,

మిగతా 2వ పేజీలో..



# రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన

- జిల్లా జైలులో బాల్క సుమన్‌కు పరామర్శ
- మాజీమంత్రి కొప్పుల, మాజీ ఎమ్మెల్యే కోరుకొండ చందర్
- బెయిల్ పిటిషన్‌పై వాదనలు నేటికి వాయిదా

**ఆదిలాబాద్, నీలగిరివార్త :**

ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న బీఆర్ ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకొండ చందర్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని, జైలులో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం జైలు బయట వారు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు 14 మంది గెలిచినా మంత్రి వివేక్ అధికార దౌర్జన్యంతో ఎన్నికలను నిలిపివేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడి చేసి బీఆర్ఎస్ నాయకులపైనే కేసులు నమోదు చేశారని దుయ్యబట్టారు. సుమన్ పై ఉన్న పాత కేసులు తోడి బెయిల్ రాకుండా ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. దౌర్జన్యంగా క్యాతనపల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని మంత్రి వివేక్ ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. అధికార పార్టీ దౌర్జన్యాలను అడ్డుకుంటామని అన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఏనాడు ఇలాంటి చర్యలకు పాల్పడలేదని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ దురాగతాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. జైలులో అధికారులు సుమన్‌ను మానసిక శోభకు గురి చేస్తున్నారని,

మిగతా 2వ పేజీలో..



## రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్

- మున్సిపల్ ఎన్నికలల్లో డ్రామా నడిపించారు
- డ్రామాలతో కాలం గడుపుతున్న సిఎం రేవంత్
- మండిపడ్డ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

2 లో..



## ఇండియా కూటమి నేతగా రాహుల్ తప్పుకోవాలి

- నాయకత్వాన్ని ప్రాంతీయ పార్టీలకు అప్పగించాలి
- కాంగ్రెస్ నేత మణిశంకర్ అయ్యర్ సంచలన వ్యాఖ్యలు

**కోల్‌కతా :**

కాంగ్రెస్ వెటరన్ నేత మణి శంకర్ అయ్యర్ మరోసారి సొంత పార్టీపై విమర్శల దాడి చేశారు.రాహుల్ గాంధీ నాయకత్వాన్ని ప్రశ్నించారు. 'ఇండియా' కూటమి సారథ్య బాధ్యతల నుంచి రాహుల్‌గాంధీ తప్పుకోవాలని, ఆ బాధ్యతలను ప్రాంతీయ పార్టీల నేతలకు అప్పగించాలని కోల్‌కతాలో మీడియాతో మాట్లాడుతూ ఆయన సూచించారు. మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, ఎంకే స్టాలిన్, తేజస్వి యాదవ్ వంటి సమర్థులైన నేతలు రాహుల్ గాంధీ నుంచి పగ్గాలు చేపట్టాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇటీవల పలు ఎన్నికల్లో వైఫల్యాలను

మిగతా 2వ పేజీలో..

# వికసిత బెంగాల్ బాధ్యత నాది

- ఆందోళన కలిగించేలా బెంగాల్లో చొరబాట్లు
- బంగారు బంగ్లా కలలు సాకారం చేసుకుందాం
- బెంగాల్ ప్రజలకు ప్రధాని మోడీ బహిరంగ లేఖ

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరుగనున్న వేళ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బెంగాల్ ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితిపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొద్ది నెలరోజుల్లో బెంగాల్ భవితను నిర్ణయించే కీలక ఎన్నికలు



జరుగ నున్నాయని, భావితరాల భవిష్యత్తును నిర్ణయించే ఈ ఎన్నికల్లో ప్రజలు వివేకవంతమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. బంగారు బంగ్లా కలల సాకారానికి తాను భరోసా ఇస్తున్నానని

మిగతా 2వ పేజీలో..

# రాహుల్ గాంధీని ప్రధాని చేద్దాం!

- రానున్న ఎన్నికల్లో అత్యధిక ఎంపి స్థానాలు దక్కేలా కృషి
- దేశ సమస్యలకు అదొక్కటే పరిష్కారం
- డిసిసి అధ్యక్షుల శిక్షణా శిబిరంలో డిప్యూటి సిఎం భట్టి

**వికారాబాద్,నీలగిరివార్త :**

రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే ఈ దేశంలోనే రుగ్మతలకు పరిష్కారం లభిస్తుందని, ఆయనను ప్రధానమంత్రిగా చేసే వరకు రెండు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నిరంతరం పనిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రెండు రాష్ట్రాల్లో



అత్యధిక ఎంపీ స్థానాలు గెలుచుకునేలా కృషి చేయాలని డిప్యూటీ సీఎంఅన్నారు. వికారాబాద్ లో నిర్వహిస్తున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో సోమవారం ఆయన మాట్లాడారు. కుల సమస్యలు, రిజర్వేషన్లు, కాంగ్రెస్ వాదిగా కుల వివక్ష నిర్మూలనకు ఎలా

మిగతా 2వ పేజీలో..

# బ్యాంకుల వల్లే బంగారం ధరలకు రెక్కలు

- మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు
- అంతర్జాతీయ పరిణామాలే కారణమన్న నిర్మలా సీతరామన్

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

దేశీయ మార్కెట్లో విలువైన లోహాల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. సోమవారం ట్రేడింగ్‌లో వెండి ధర ఏకంగా కిలోకు రూ.15వేలకు పైగా పెరగగా, బంగారం ధర 10 గ్రాములకు రూ.3 వేలకు పైగా ఎగబాకింది. ఈ అసాధారణ పెరుగుదలపై కేంద్రఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. పెట్టు



బడిదారులకు మరియు వినియోగదారులకు కీలక విషయాలు వెల్లడించారు.. ఆర్బీఐ బోర్డు సమావే శం అనంతరం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. బంగారం, వెండి ధరల పెరుగుదల వెనుక ఉన్న అంతర్జాతీయ పరిణామాలను వివరించారు.. కేంద్ర

మిగతా 2వ పేజీలో..

# దిగుమతులపై సుంకాల విధింపు నిలిపివేత

- సుప్రీం తీర్పుతో దారికొచ్చిన ప్రభుత్వం
- మంగళవారం నుంచి నిలిపివేస్తున్నట్లు వెల్లడి
- అమెరికా కస్టమ్స్ శాఖ ప్రకటన విడుదల

**వాషింగ్టన్ :**

దిగుమతులపై సుంకాల విధింపును మంగళవారం నుంచీ నిలిపి వేయనున్నామని అమెరికా కస్టమ్స్ శాఖ తాజాగా ఒక ప్రకటనలో తెలిపింది. ఆర్థిక ఎమర్జెన్సీ పేరిట ట్రంప్ ప్రభుత్వం విధిస్తున్న సుంకాలు చెల్లవంటూ అమెరికా సుప్రీం కోర్టు ఇటీవల తీర్పునిచ్చిన నేపథ్యంలో యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్స్ ప్రొటెక్షన్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనమిక్ పవర్స్



చట్టం కింద సుంకాల వసూళ్లను నిలిపివేస్తున్నట్టు తెలిపింది. అమెరికా కాలమానం ప్రకారం, మంగళవారం అర్ధరాత్రి 12.01 నుంచి ఇది అమల్లోకి వస్తుందని పేర్కొంది.సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన మూడు రోజులకు కస్టమ్స్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. వెంటనే సుంకాల వసూలును ఎందుకు నిలిపివేయలేదో చెప్పలేదు. ఇప్పటివరకూ వసూలు చేసిన సుంకాల డబ్బును రీఫండ్

మిగతా 2వ పేజీలో..



కేజీబీవీ బెడ్స్ టెండర్లలో

## రూ.100 కోట్ల కుంభకోణం

- లోకాయుక్తలో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్‌వీ నేత గెల్లు శ్రీనివాస్

కేజీబీవీ బంకర్ బెడ్స్ టెండర్లలో జరిగిన రూ.100 కోట్ల కుంభకోణంపై వెంటనే సీబీఐ విచారణ జరపాలని బీఆర్ ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

2 లో..


# సామాజిక సమానత్వానికి ఏపీ ప్రభుత్వం కృషి

- వెనకబడిన వర్గాలకు ప్రాధాన్యతకు చర్యలు
- సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేశాం
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఎక్కువ కేటాయింపులు
- కల్తీ పాల మృతుల కుటుంబాలకు పదిలక్షలు
- అసెంబ్లీలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన

**అమరావతి, నీలగిరివార్త :**

సామాజిక సమానత్వం అనే లక్ష్యం కోసం ఎన్డీయే కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రాజకీయంగా కూడా వెనకబడిన వర్గాలకు ప్రాధాన్యం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. అసెంబ్లీలో సోమవారం సంక్షేమ బ్జడెట్ కేటాయింపులపై చర్చించారు. సంక్షేమం విషయంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేశామని ఉద్ఘాటించారు. ఆటో కార్మికులు, మత్స్యకారులు, చేనేతలకు కూడా మేలు చేశామని తెలిపారు. నిత్యావసర సరకులు కూడా సక్రమంగా అందించేలా సాంకేతికత సాయం తీసుకున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ఎస్సీ, ఎస్టీ, బీసీ,

మిగతా 2వ పేజీలో..



# కేజీబీవీ బెడ్స్ టెండర్లలో రూ.100 కోట్ల కుంభకోణం

**లోకాయుక్తలో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్వీ నేత గెల్లు శ్రీనివాస్**



**హైదరాబాద్, నీలగిరివార్త :** కేజీబీవీ బంకర్ బెడ్స్ టెండర్లలో జరిగిన రూ.100 కోట్ల కుంభకోణంపై వెంటనే సీబీఐ విచారణ జరపాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంభకోణం విషయంలో ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం లో చలనం లేదని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అవినీతి అడ్డుకట్టలేకుండా కొనసాగుతోందని విమర్శించారు. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ , మైనారిటీ విద్యార్థులు చదువుకునే కేజీబీవీ పాఠశాలల్లో మౌలిక వసతుల పేరుతో ఈ టెండర్లలో భారీ అవినీతి జరిగిందని పేర్కొన్నారు .నాసిరకం బంకర్ బెడ్స్ సరఫరా చేసి టెండర్లలో నియమ నిబంధనలను ఉల్లంఘించి ట్రూఫా , ముఫత్లాన్ కంపెనీలకు టెండర్లు కట్టబెట్టారని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రూ. 12 వేల ఒక బెడ్డును లోకల్ ఎంఎస్ఎంఈలకు లకు లబ్ది చేకూర్చాలనే ఉద్దేశంతో టెండర్లో భాగస్వామ్యం చేసారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అదే బెడ్డును రూ. 35 వేలకు మధ్యప్రదేశ్ నుంచి కొనుగోలు చేస్తూ ఒక్కో బొడ్డుపై 22 వేల రూపాయలను ఎస్టిమేషన్ కాస్ట్ పెంచి కాంట్రాక్టర్‌కు లబ్ది చేకూర్చారని ఆరోపించారు. మొత్తం 45,360 బెడ్‌లకు గాను ఒక్కో బెడ్డుకు రూ. 33,446 అందజేస్తున్నాని, దాదాపుగా రూ. 164 కోట్ల రూపాయలను ఢిల్లీలో రాహుల్ గాంధీకి చేరవేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కుంభకోణంపై వెంటనే సీబీఐతో న్యాయ విచారణ జరపాలని, అక్రమాలకు పాల్పడిన అధికారులపై, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## తెలంగాణ టిజి ఎడ్‌సెట్ నోటిఫికేషన్ విడుదల

**23నుంచి ఎప్రిల్ 15 వరకు దరఖాస్తులకు అవకాశం**

**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్రంలోని బీఈడీ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ప్రతిష్టాత్మక టిజి ఎడ్‌సెట్-2026 నోటిఫికేషన్‌ను వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ అధికారులు విడుదల చేశారు. ఈ ఏడాది పరీక్ష నిర్వహణ బాధ్యతలను స్వీకరించిన కేయూ, దరఖాస్తుల ప్రక్రియ నుంచి ఫలితాల విడుదల వరకు పూర్తి షెడ్యూల్‌ను ఖరారు చేసింది. దీని ప్రకారం ఫిబ్రవరి 23వ తేదీ నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుండగా, అభ్యర్థులు ఏప్రిల్ 15వ తేదీ వరకు ఎటువంటి అపరాధ రుసుము చెల్లించకుండా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. గడువు ముగిసిన తర్వాత కూడా అభ్యర్థుల సౌకర్యార్థం అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకునే వెసులు బాటును అధికారులు కల్పించారు. రూ. 250 ఫైన్‌తో ఏప్రిల్ 23 వరకు, రూ. 500 ఫైన్‌తో ఏప్రిల్ 27 వరకు , రూ. 1000 అపరాధ రుసుముతో ఏప్రిల్ 30వ తేదీ వరకు దరఖాస్తులను అనుమతించనున్నారు. ఇక పరీక్షా నిర్వహణ విషయానికి వస్తే, మే 12వ తేదీన తెలంగాణ వ్యాప్తంగా టీజీ ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. అభ్యర్థుల సంఖ్యను బట్టి ఉదయం , సాయంత్రం రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరుగుతాయి. పరీక్ష పూర్తయిన మూడు రోజుల్లోనే అంటే మే 15న అధికారులు ప్రాథమిక కీని విడుదల చేస్తారు. దీనిపై అభ్యంతరాలు ఉంటే స్వీకరించిన అనంతరం, మే 30వ తేదీన తుది ఫలితాలను వెల్లడించనున్నారు.

## వైభవంగా యాదాద్రి బ్రహ్మోత్సవాలు



**యాదగిరిగుట్ట, నీలగిరివార్త :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన సోమవారం యాదగిరీశుడిని 'గోవర్ధనగిరిధారి' అలంకరణలో భక్తులు సేవించారు. భక్తజన రక్షణెళి ధ్యేయంగా అవతారాలు దాల్చిన స్వామివారు ప్రకృతి బీభత్సం నుంచి కాపాడే భక్తజన బాంధవుడిగా శ్రీకృష్ణుడి లీలలను ప్రతిబింభించే అలంకరణలో దివ్య మనోహరంగా భక్తజనులకు దర్శనమిచ్చారు.

## సామాజిక సమానత్వానికి ఏపీ కృషి

మొదటిపేజీ తరువాయి..

మైనార్టీ వర్గాల కోసం ఎక్కువ కేటాయింపులు చేశామని చెప్పుకొచ్చారు. బడ్జెట్ కేటాయింపులు అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని వివరించారు. స్వర్ణాంధ్ర - 2047 విజన్‌లో భాగంగా తలసరి ఆదాయం రూ.3 లక్షల నుంచి రూ.54 లక్షలకు పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భావితరాల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. అంగన్‌వాడీ నుంచి స్కూళ్లు, కాలేజీల వరకూ మంచి విద్య, వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. పేద వర్గాల ఆదాయం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించామని సీఎం చెప్పారు. పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తొలగించటానికి చర్యలు తీసుకుంటున్నామని చంద్రబాబు తెలిపారు. 10 లక్షల బంగారు కుటుంబాలను లక్షమంది మార్గదర్శకులు దత్తత తీసుకున్నారని వివరించారు.

## దిగుమతులపై సుంకాల విధింపు నిలిపివేత

మొదటిపేజీ తరువాయి..

చేయడంపై కూడా క్లారిటీ ఇవ్వలేదు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగుమతులపై కొత్తగా 10 శాతం కనీస సుంకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దాన్ని 15 శాతానికి పెంచారు. ఐఈఈపీఏ చట్టానికి బదులు వాణిజ్య చట్టం-1974లోని సెక్షన్ 122 కింద సర్‌చార్జ్ పేరిట ఈ సుంకాలకు తెరతీశారు. అయితే, అమెరికా చట్టసభల అనుమతి లేనిదే వీటిని కూడా 150 రోజులకు మించి పొడిగించే అవకాశం లేదు. ఇక జాతీయ భద్రత పేరిట స్టీల్, అల్యూమినియం, సెమికండక్టర్స్, ఆటో రంగాలపై గతంలో విధించిన సుంకాలనూ ట్రంప్ కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో శాశ్వత ప్రాతిపదికన సుంకాలు విధించేం దుకు మార్గాలను అన్వేషించాలని వాణిజ్య విభాగానికి ఆయన సూచించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇకపోతే సుంకాల విధింపు చెల్లదంటూ అమెరికా సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వానికి కొత్త చిక్కులు మొదలయ్యాయి. సుంకాల వల్ల ఇప్పటివరకూ అధిక ధరలు చెల్లించిన అమెరికన్ కస్టమర్లు తమకు రీఫండ్స్ కావాలని పట్టుబడుతున్నారు. ఈ జాబితాలో ట్రంప్ రాజకీయ ప్రత్యర్థులతో పాటు కార్పొరేట్ కంపెనీలు కూడా ఉన్నాయి. అయితే, ఈ ప్రక్రియ అంత సులభం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు.

# రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్

- ముున్సిపల్ ఎన్నికలల్లో డ్రామా నడిపించారు
- డ్రామాలతో కాలం గడుపుతున్న సిఎం రేవంత్
- మండిపడ్డ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



**హైదరాబాద్, నీలగిరివార్త :**

సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు మొత్తాన్ని ఒక డ్రామా నడిపించారని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మెతుకు ఆనంద్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ ఒక్క రోజూ మున్సిపాలిటీల అభివృద్ధి గురించి చెప్పలేదని సంజయ్ అన్నారు. ప్రజాస్వామ్యాన్ని నమ్ముకున్న వ్యక్తిగా, ఒక డాక్టర్‌గా, రాజ్యాంగాన్ని నమ్ముకున్న వ్యక్తిగా అన్ని వాస్తవాలను ప్రజల ముందు పెడుతున్నానని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ముందు మా నాయకుడు హరీశ్‌రావు సిట్ పేరుతో నోటీసులు ఇచ్చి మొదటి డ్రామాకు తెరలేపారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమైనా ఉందా అంటే మన్ను లేదు మశానం లేదని అన్నారు. దావోస్ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విహార యాత్రకు చేశాడని.. మొత్తం 12 రోజుల పాటు వెళ్లిన ముఖ్యమంత్రి , దావోసు నుండి తెలంగాణకు వచ్చిన పెట్టుబడులు గురించి చెప్పలేదని పేర్కొన్నారు. పెట్టుబడులపై మంత్రి శ్రీధర్ బాబు అయినా మాట్లాడతాడని అనుకుంటే ఆయన కూడా మాట్లాడలేదని చెప్పారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనను విహార యాత్ర అంటున్నామని విమర్శించారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా తెలంగాణ జాతిపిత అయిన కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులిచ్చి రెండో డ్రామాకు తెరలేపారని సంజయ్ మండిపడ్డారు. ప్రజల దృష్టి మరల్చడంలో రేవంత్ రెడ్డి ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉన్నప్పుడు మున్సిపాలిటీల్లో సభలు నిర్వహిస్తాడని.. మున్సిపల్ ఎన్నికలు ఉన్నప్పుడు గ్రామ పంచాయతీలో సభలు నిర్వహిస్తాడని చెప్పారు. ఏదో ఒక రకంగా ప్రజలను రేవంత్ రెడ్డి మభ్య పెడుతున్నాడని మండిపడ్డారు. ఇతర పార్టీలతో అంటకాగేది రేవంత్ రెడ్డి అని.. కానీ బీఆర్ఎస్‌కు బీజేపీకి లింక్ పెడుతున్నారని విమర్శించారు. వీణా వాణి గురించి నీచంగా మాట్లాడిన వ్యక్తి రేవంత్ రెడ్డి అంటూ ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రానికి ముమ్మాటికి జాతిపిత కేసీఆరే అని స్పష్టం చేశారు. ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని.. తగిన సమయంలో రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమని సంజయ్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసే వరకు కేసీఆర్ ను తిట్టడం తప్పా, అభివృద్ధి గురించి మాట్లాడడం లేదని తెలిపారు. తప్పులు చేస్తే చెప్పండి అని మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి, ప్రతిరోజు తప్పులు చేస్తూనే ఉన్నాడని పేర్కొన్నారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి సమస్యలపై మాట్లాడే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో నిజాయితీగా ప్రజల సమస్యల పై చర్చ చేయాలన్నారు. ఈ బడ్జెట్ లో మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు ఇస్తామని చెప్పిన హామీలకు నిధులు కేటాయించకపోతే వారందరూ కలిసి కాంగ్రెస్‌కుబుద్ధి చెప్పడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో రేవంత్ రెడ్డికి ఫేవరేట్ సబ్జెక్ట్ అయిన రియల్ ఎస్టేట్ గురించి మాట్లాడుదామని తెలిపారు. సమావేశాలకు వచ్చే ముందు దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలుసుంటే బావుంటుందని రేవంత్ రెడ్డిపై సెటైర్లు వేశారు. ఎట్టకేలకు దేవాదుల ప్రాజెక్టు దగ్గరకు వెళ్లినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు శ్రీరామ రక్ష అని రేవంత్ రెడ్డికి తెలుసు అని సంజయ్ అన్నారు. అందుకే కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ చేయాల్సిందేనని తెలిపారు. బడ్జెట్ సమావేశాల్లో మాకు మైక్ ఇవ్వమని చెప్పండి, జలాల పై చర్చకు సిద్ధమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గజిని లాంటి వాడు, ఆయన చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని విమర్శించారు. ఈసారి అయిన అసెంబ్లీ గౌరవించి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి మాట్లాడే అవకాశం ఇవ్వాలని సూచించారు. పార్టీ మారారని ఆసిఫాబాద్ మున్సిపల్ కౌన్సిలర్‌పై అనర్హత వేటు వేశారని సంజయ్ తెలిపారు. 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారినా స్పీకర్ వారిపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ కు మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేలు ప్రచారం చేసినా చర్యలు తీసుకోలేదని అన్నారు.

# జిల్లా జిల్లాకు కాంగ్రెస్‌కు భూములు!

మొదటిపేజీ తరువాయి..

వాటి విలువను ఐడీబీఐ క్యాపిటల్.. రైళ్లు, ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థ వంటి సాం కేతిక అంశాలపై డీఎంఆర్‌సీ మదింపు చేసి ప్రాథమిక నివేదికలిచ్చాయి. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవా రం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. హైద రాబాద్ మెట్రోపై తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోని నిర్వహిస్తున్న ఎల్అండ్‌టీ నుంచి పూర్తిగా ప్రభుత్వాధీనంలోకి తీసుకునేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ప్రకారం మార్చి 31వ తేదీలోపు మెట్రోను పూర్తిగా స్వాధీనం చేసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఈ టేకోవర్ మొత్తం విలువ సుమారు రూ.15,000 కోట్లుగా అంచనా వేసింది. ఇందులో మెట్రోపై ఉన్న అప్పులు రూ.13,000 కోట్లు కాగా, ఎల్ అండ్‌టీ సంస్థ ఈక్విటీ వాటా రూ.2,000 కోట్లుగా ఉంది. మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలంటే మొదటి దశ పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని కేంద్ర ప్రభుత్వం షరతు విధించింది. ఈ నేపథ్యంలోనే మెట్రోను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకునే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయంతో హైదరాబాద్ మెట్రో విస్తరణకు మార్గం సుగమం కానుంది. నగరంలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆధీనంలోకి మెట్రో వచ్చిన తర్వాత.. మెట్రో విస్తరణ వేగవంతం అవుతుంది. ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుంది. రవాణా వ్యవస్థపై ప్రభుత్వానికి పూర్తి నియంత్రణ ఉంటుంది. భవిష్యత్ ప్రాజెక్టులకు కేంద్ర సహాయం పొందడం సులభం అవుతుంది. ఇది నగర అభివృద్ధికి కీలక నిర్ణయంగా భావిస్తోంది. ఇకపోతే ఈ సమావేశంలో రాష్ట్ర పురోగతికి సంబంధించి పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. వైద్య విధాన పరిషత్‌లో మార్పులు , భూ కేటాయింపులపై కేబినెట్ ముద్ర వేసింది. రాష్ట్రంలోని వైద్య రంగంలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. 'తెలంగాణ వైద్య విధాన పరిషత్' పేరును ఇకపై 'డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్'గా మారుస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మార్పుతో పాటు, ఇప్పటివరకు పరిషత్ పరిధిలో ఉన్న ఉద్యోగులను పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులు గా పరిగణించాలని నిర్ణయించారు. దీనివల్ల వేలమంది వైద్య సిబ్బందికి లబ్ది చేకూరనుంది.

# వికసిత బెంగాల్ బాధ్యత నాది

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. జై మహాకాళి' అంటూ ప్రధాని తన లేఖను ప్రారంభించారు. 'మరి కొద్ది నెలల్లోనే బెంగాల్ భవిష్యత్తు నిర్ణయం కోబోతోంది. మీరు తీసుకునే తెలివైన నిర్ణయం పైనే భావితరాల భవిష్యత్తు, దిశానిర్దేశర ఆధారపడి ఉంటుంది. సోనార్ బంగ్లా కోసం యువకులు, పెద్దలు, మహిళలు కన్న కలలు కల్లలుగా మిగిలిపోతున్న పరిస్థితి ఇవాళ ఉంది. వారి బాధలు నన్ను కలిచివేస్తున్నాయి. ఇందుకోసం హృదయపూర్వకంగా ఒక తీర్మానం చేసుకున్నాను. వికసత్ బంగ్లా సాధనకు నిర్ణయం తీసుకున్నాను' అని ఆ లేఖలో మోదీ పేర్కొన్నారు. గత 11 ఏళ్లుగా దేశ ప్రజల ఆశీస్సుల బలంతో ప్రజాసంక్షేమానికి, దేశ సర్వతోముఖాభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం పాటుపడిందని, రైతుల సంక్షేమం నుంచి యవత కలల సాకారం, మహిళా సాధికారత వరకూ కృషి చేసిందని చెప్పారు. ప్రభుత్వ విధానాల వల్ల సాధించిన సానుకూల ఫలితాలను ఇవాళ ప్రజలు చూస్తున్నారని అన్నారు. బెంగాల్ అభివృద్ధి విషయంలో మమతాబెనర్జీ ప్రభుత్వం సహాయ నిరాకరణ చేస్తోందని మోదీ ఆ లేఖలో విమర్శించారు. అయినప్పటికీ ప్రజాసంక్షేమానికి కట్టుబడి కేంద్రం ముందుకు వెళ్తోందన్నారు. 'జన్-ధన్ యోజన'తో పశ్చిమబెంగాల్‌లోని సుమారు 5 లక్షల మందికి బ్యాంకు అకౌంట్లు తెరిచామని, స్వచ్ఛభారత్ అభియాన్ కింద 85 లక్షల టాయిలెట్లను రాష్ట్రంలో నిర్మించామని చెప్పారు. చిన్న వ్యాపారులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు రూ.2.82 లక్షల కోట్లు రుణాలిచ్చామని, 56 లక్షల మంది సీనియర్ సిటిజన్లకు అటల్ పెన్షన్ యోజన కింద లబ్ది చేకూర్చామని, ఉజ్వల్ యోజన కింద కోటికి పైగా ఎల్పీజీ కనెక్షన్లు ఇచ్చామని చెప్పారు. 'కిసాన్ సమ్మాన్ నిధి' ద్వారా 52 లక్షల మంది రైతులకు నేరుగా ఆర్థిక సాయం అందించామని వివరించారు.'నేతాజీ సుభాష్ చంద్రబోస్ పుట్టిన గడ్డలో ఇవాళ అక్రమ చొరబాట్లు, మహిళలపై హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. రబీంద్రనాథ్ ఠాగూర్ కలలుకన్న సోనార్ బంగ్లా ప్రమాదంలో పడింది. ఇవాళ బెంగాల్ పూర్వ గౌరవాన్ని పునరుద్ధరించాలి. మార్పు అనివార్యం. బెంగాల్ అభివృద్ధి ప్రయాణంలో అంతా కలిసిరావాలి. 2026లో వికసిత్ వెస్ట్ బెంగాల్ కోసం ప్రతినబూనుదాం' అని మోదీ ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.

# రాహుల్ గాంధీని ప్రధాని చేద్దాం!

మొదటిపేజీ తరువాయి..

పోరాటం చేయాలన్న అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. దేశంలో అంటరానితనం, వివక్ష సమస్య ఎక్కడ ఎదురైనా రాహుల్ గాంధీ అక్కడ ప్రత్యక్షం అవుతారని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేముల కుల వివక్షను భరించలేక బలవన్మరణానికి పాల్పడితే రాహుల్ గాంధీ నేరుగా యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో చర్చించి పోరాట విధానాన్ని ఖరారు చేశారని తెలిపారు. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను ఎవరిని కూడా యూనివర్సిటీలోకి రానివ్వలేదు అంటరానితనం సమస్యను సమస్యగా చూడాలి తప్ప రాజకీయ జోక్యం ఉండకూడదన్నది ఆయన ఆలోచన అని వివరించారు. ఆయన ఆలోచన మేరకు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో రోహిత్ వేముల చట్టం తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం రాగానే వనరులు సంపద సమానంగా పంచుతామని ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ప్రకటించారు ఆయన ప్రకటించినట్టుగా అధికారంలోకి రాగానే ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. దేశ స్వాతంత్రం అనంతరం ఎక్కడా జరగని కుల గణనను ప్రజా ప్రభుత్వం 50 రోజుల్లో పూర్తి చేసి శాసనసభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం పొందాలని వివరించారు.దేశానికి స్వాతంత్రం సాధించడంతోపాటు ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం సాధించేందుకు అనేక విప్లవాత్మక చట్టాలు చేసిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందని తెలిపారు. స్వాతంత్రం ముందు నుంచి దేశంలోని రుగ్మతల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న కాంగ్రెస్ పార్టీని దేశంలో లేకుండా చేసేందుకు బీజేపీ కాంగ్రెస్ ముక్తభారత్ చేస్తాం, రాజ్యాంగాన్ని మారుస్తాం అంటుంది అన్నారు. ఈ సమాజం సామాజికంగా, ఆర్థికంగా విభజన జరిగి ఇలాగే ఉండాలని కొన్ని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయని తెలిపారు. కులం అనేది భారతదేశంలో ఒక వాస్తవం, తాను కుల వివక్షణ ఎదుర్కొన్నానని వివరించారు. ఈ సమాజంలో కుల వివక్ష ఉంటుంది అన్న వాస్తవాన్ని మదిలో పెట్టుకుని బలమైన సంకల్పంతో అనుకున్న లక్ష్య సాధనకు ముందుకు పోతున్న క్రమం లో వివక్ష ఎదురైన అది మన లక్ష్యాలను దెబ్బతీయలేదని వివరించారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన

మొదటిపేజీ తరువాయి..

దోమలు బాగా ఉన్న పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి తెలిపారు. కొంత అనారోగ్యానికి గురైన వైద్యం అందించడం లేదని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఇదిలావుంటే రిమాండ్‌లో ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బెయిల్ పిటిషన్ పై వాదనలను కోర్టు నేటికి వాయిదా వేసింది. జిల్లా జైలులో ఉన్న బాల్కసుమన్‌కు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణకు రాగా కోర్టు పరిశీలించింది.కౌంటర్ పిటిషన్ పై గడువు కావాలని పోలీసులు కోరగా బెయిలు పిటిషన్ పై వాదనలను రేపటికి వాయిదా వేసింది. జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు అత్యధిక సంఖ్యలో విజయం సాధించగా చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికకు కాంగ్రెస్ అడ్డంకులు సృష్టించింది. పోలీసులను, ప్రభుత్వాన్ని నిలదీసిన బాల్కసుమన్‌పై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించింది . గత వారం రోజులకు పైగా సుమన్ మంచిర్యాల జిల్లా జైలులో ఉన్నారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు బంద్ నిర్వహించాయి .

### బ్యాంకుల వల్లే
# బంగారం ధరలకు రెక్కలు

మొదటిపేజీ తరువాయి..

బ్యాంకుల కొనుగోళ్లు.. గతంలో కేవలం భారత్, చైనా డిమాండ్ వల్లే ధరలు పెరిగేవి. కానీ, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని దేశాల కేంద్ర బ్యాంకులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నాయి. ఇదే ప్రస్తుత పెరుగుదలకు ప్రధాన కారణం అని వెల్లడించారు. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు మరియు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న కొత్త సుంకాల హెచ్చరికల వల్ల స్టాక్ మార్కెట్లు అస్థిరంగా ఉన్నాయి. దీంతో సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు ఇన్వెస్టర్లు మొగ్గు చూపుతున్నారని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. భారత్ తన బంగారం అవసరాల కోసం పూర్తిగా దిగుమతులపైనే ఆధారపడుతోంది.. దేశీయంగా తగినంత వెలికితీత వనరులు లేకపోవడం కూడా ధరలపై ప్రభావం చూపుతోందని వెల్లడించారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. తాజా ధరల వివారల్లోకి వెళ్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.3,724 పెరిగి.. రూ.1,60,600కి చేరింఇ.. ఇదే సమయంలో కిలో వెండి ధర రూ.15,931 పెరిగి రూ.2,68,875కు ఎగబాకింది.. అయితే, బంగారం, వెండి ధరల పెరుగుదలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఆర్బీఐ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. కొనుగోళ్లు ఇంకా పరిమితి దాటలేదు‘ అని పేర్కొన్నారు ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్..

## ఇండియా కూటమి నేతగా రాహుల్ తప్పకోవాలి

మొదటిపేజీ తరువాయి..

చవిచూడడాన్ని అయ్యర్ ప్రస్తావిస్తూ, మమతా బెనర్జీని దూరం చేసుకోవడం వల్లే కాంగ్రెస్ బలహీనపడిందని అభిప్రాయపడ్డారు. మమతా బెనర్జీ లేకుంటే 'ఇండియా' కూటమి ఉనికికే ప్రమాదమని అన్నారు. కూటమి బాధ్యతలను తన చేతిలో పెట్టుకోకుండా ప్రాంతీయ పార్టీల నేతలైన స్టాలిన్, మమతా దీదీ, అఖిలేష్, తేజస్వి, ఇంకెవరికైనా రాహుల్ గాంధీ అప్పగిస్తారని ఆశిస్తున్నానని, వారయితే ఎక్కువ సమయం కేటాయించగలరని అయ్యర్ అన్నారు. కాంగ్రెస్‌పై మణిశంకర్ అయ్యర్ నిశిత విమర్శలు చేయడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పాల్గొన్న ఒక కార్యక్రమానికి అయ్యర్ హాజరయ్యారు. పినరయి విజయన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారంటూ ఆయనపై ప్రశంసలు కురిపించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

మంగళవారం

24.02.2026


# రెండు నెలల చిన్నారి మృతి అగ్రకుల అహంకార దారుణం!

- నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

- ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ అడ్డూరి అనిల్ మాదిగ

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**



కుమ్మెర మల్లన్న జాతరలో చోటుచేసుకున్న దారుణ ఘటన రాష్ట్రాన్ని కుదిపేస్తోంది అగ్రకుల అహంకారానికి బలై రెండు నెలల అమాయక చిన్నారి మృతి చెందడం తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది దేవుని దర్శనానికి వెళ్లిన కుటుంబంపై జరిగిన దాడి అమానుషమని ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ అడ్డూరి అనిల్ మాదిగ మండిపడ్డారు సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధార్మిక స్థలాలు అన్నీ ప్రజలకే చెందినవని అక్కడ కులం పేరుతో అడ్డంకులు సృష్టించడం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కినట్టేనని తీవ్రంగా విమర్శించారు అగ్రకుల దౌర్జన్యంతో అమాయక శిశువు ప్రాణాలు కోల్పోవడం సమాజానికి మచ్చ అని ఆవేదన వ్యక్తం చేశారు ఈ ఘటనలో పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయడంతో పాటు గౌరవప్రదమైన ఆర్థిక సహాయం ప్రకటించాలని కోరారు నిందితులను కాపాడే ప్రయత్నాలు జరిగితే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజాస్వామ్య ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు రెండు నెలల చిన్నారి మృతి ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అంగరంగ వైభవంగా దుర్గం చెరువు శ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

మోమిన్ పేట మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో శ్రీ శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి జాతర ఉత్సవం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు సోమవారం గ్రామస్తులందరూ భక్తిశ్రద్ధలతో గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో అగ్ని గుండము పార్వతి దేవి జననము రుద్రాభిషేకం పార్వతి పరమేశ్వరుల కళ్యాణము వంటి కార్యక్రమాలు నిర్వహించారు జాతర మహోత్సవ కార్యక్రమానికి వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనోన్య మున్సిపల్ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ వికారాబాద్ మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ లు చాపల శ్రీనివాస్ ముదిరాజ్ వై మహేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు జాతర మహోత్సవానికి హాజరైన భక్తులకు పెద్ద గొల్ల చిన్న శివయ్య లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు జాతర ఉత్సవానికి వెల్ చాల్ దుర్గం చెరువు పులుమద్ది మో గ్రామాలకు చెందిన ప్రజల మండలి భక్తులకి నిత్య భజన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ పటేల్ గ్రామ సర్పంచ్ లావణ్య ఆధ్వర్యంలో జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.



## ఉమామహేశ్వరుని సన్నిధిలో మున్సిపల్ చైర్ పర్సన్ ప్రత్యేక పూజలు

- స్వయంగా పంచామృతాలతో అభిషేకం నిర్వహించిన మొరిశెట్టి నివేదిత లక్షాది దంపతులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

కాసరాబాద్ రోడ్ లో గల అతి పురాతనమైన శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం ఇటీవల నూతనంగా మున్సిపల్ చైర్పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేసిన మొరిశెట్టి నివేదిత లక్షాధి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమామహేశ్వర స్వామికి స్వయంగా తమ స్వహస్తాలతో పంచామృత అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి పురాతనమైన శ్రీ ఉమామహేశ్వర స్వామి నీ దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం అన్నారు. సూర్యాపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. సూర్యాపేట ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. వీరి వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు రాచకొండ శ్రీనివాస్, దేవాలయ నిర్వాహకులు ఉప్పలంచు సీతయ్య తదితరులు ఉన్నారు.





## సరోగసి అక్రమాలపై విచారణ

- ఇడి కస్టడీకి డాక్టర్ నమ్రత- కోర్టు ఆదేశాలతో విచారణకు సిద్ధం

**హైదరాబాద్,ఫిబ్రవరి23 నీలగిరి వార్త**

సృష్టి సరోగసీ అక్రమాల కేసులో అరెస్టైన డాక్టర్ నమ్రతపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తులో మరింత వేగం పెరిగింది. ఈ కేసులో డాక్టర్ నమ్రతను ఈడీ కస్టడీకి అప్పగిస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల ప్రకారం రెండు రోజుల పాటు ఈడీ కస్టడీలో విచారణ జరగనుంది. ఈ కేసు సరోగసీ పేరుతో అక్రమాలు, హవాలా, మనీలాండరింగ్ ఆరోపణలతో సంబంధం ఉండటంతో దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. డాక్టర్ నమ్రతను ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ఈడీ కోర్టును కోరింది. అయితే కేసు వివరాలను పరిశీలించిన న్యాయస్థానం.. రెండు రోజుల పాటు మాత్రమే కస్టడీకి అనుమతించింది. కోర్టు ఆదేశాల ప్రకారం మంగళవారం, బుధవారం రెండు రోజుల పాటు ఈడీ అధికారులు డాక్టర్ నమ్రతను తమ కస్టడీలోకి తీసుకుని విచారణ చేపట్టనున్నారు. ఈ రెండు రోజుల విచారణలో కేసుకు సంబంధించిన కీలక అంశాలను వెలికితీసే ప్రయత్నం చేయనున్నారు.

# కామారెడ్డి చైర్‌పర్సన్‌గా ఉమారాణి బాధ్యతల స్వీకరణ

- భారీ బందోబస్తు ఏర్పాటు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా ఉమారాణి సోమవారం బాధ్యతలు తీసుకోనున్నారు. అయితే బీజేపీ, కాంగ్రెస్ మధ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆస్తుల వివాదం సాగుతుండగా ఉద్రిక్త పరిస్థితుల మధ్య ఈ కార్యక్రమ నిర్వహణపై ఉత్కంఠ నెలకొంది. ఈనెల 16న మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం, ఛైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక, వారి ప్రమాణస్వీకారం ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. అయితే సోమవారం మున్సిపల్ కార్యాలయం లో ఛైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి బాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ హాజరు కానున్నారు. అయితే కామారెడ్డి మున్సిపల్ చరిత్రలో ఛైర్మన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి మొట్టమొదటి సారిగా భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది. మూడురోజులుగా ఉద్రిక్త పరిస్థితులుమూడు రోజులుగా పట్టణంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పోలీసులు భారీబందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా తెలుస్తోంది. మున్సిపల్ ఛైర్‌పర్సన్ బాధ్యతల స్వీకరణ అనంతరం కార్యాలయ ఆవరణలో సభ నిర్వహణకు ఏర్పాటు చేశారు. దీంతో పోలీసులు




అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎస్పీ రాజేష్ చంద్ర మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని పదవి బాధ్యతల స్వీకరణ అనంతరం సభను ఇతర చోట ఏర్పాటు చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. దాంతో సభను సత్య కన్వెన్షన్ హాలుకు మార్చారు.

# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షల నిర్వహణలి
- 98 పరీక్షా కేంద్రాలలో 16975 మంది విద్యార్థులు హాజరు
- పరీక్షల నిర్వహణపై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 23:**

జిల్లాలో పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సోమవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలలో మన జిల్లాకు చెందిన 16975 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరవుతున్నట్లు, వీరి కోసం 98 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద అవసరమైన మేర భద్రత ఏర్పాట్లు కల్పించాలని అదనపు కలెక్టర్ పోలీస్ అధికారులకు సూచించారు. 6 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు ఏర్పాటు చేయాలని, ప్రతి ఫ్లయింగ్ స్క్వాడ్ లో డిప్యూటీ తహసిల్దార్, ఎస్ఐ సభ్యులుగా ఉండాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటుకు సిబ్బంది వివరాలు అందించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా సమయంలో ప్రతి పరీక్షా కేంద్రం చుట్టుపక్కల ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని అన్నారు. ప్రశ్న పత్రాల తరలింపుకు సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో పెట్టాలని అన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా అవసరమైన రూట్ లలో బస్సులు నడపాలని అదనపు కలెక్టర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. ప్రశ్న పత్రాలను సమీప పోలీస్ స్టేషన్ నందు భద్రపరిచి పరీక్ష రోజు బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు సకాలంలో సరఫరా



చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనర్ వై. లక్ష్మీప్రసాద్, విద్యాశాఖ ఏడి చావా శ్రీనివాస్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన పై సమీక్ష

**దేవరకొండ నీలగిరి వార్త**

బాల్య వివాహాలపై అవగాహన చేయడంతో పాటు నష్టాలపై ఐసిడిఎస్ సిడిపిఓ ,ఎంపీడీవో లు సంయుక్తంగా ఐసిడిఎస్ సూపర్వైజర్లకు అవగాహన కల్పించారు. దేవరకొండ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో ఆఫీస్ దేవరకొండ నందు భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం మీద లైన్ డిపార్ట్మెంట్స్ తో మండల స్థాయి కన్వర్జెన్సీ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు వివరించడం జరిగింది, బాల్యవివాహాల వల్ల విద్య ఆగిపోతుంది ,ఆరోగ్య సమస్యలు వస్తాయి, భవిష్యత్తు నాశనం అవుతుంది ,కాబట్టి ఎక్కడైనా బాల్యవివాహం జరిగే పరిస్థితి ఉంటే వెంటనే 1098 హెల్ప్ లైన్ నెంబర్ కి సమాచారం ఇవ్వాలి అని తెలియజేశారు,ఏ సి డి పి ఓ అనురాధ మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా బాలబాలికలపై పడుతుంది సోషల్ మీడియాను ఎంతవరకు అవసరమో అంతవరకే ఉపయోగించుకోవాలి అని తెలియజేశారు, తెలియని వ్యక్తులతో చాట్ చేయకూడదు, వ్యక్తిగత సమాచారం ఫోటోలు పంపకూడదు అని వివరించడం జరిగింది. షీ టీం ఎస్ఐ సాలకమ్మగారు మాట్లాడుతూ సైబర్ బుల్లింగ్ డిజిటల్ వైలెన్స్ జరిగినట్లయితే 1930 , మహిళా హెల్ప్ లైన్ 181 నెంబర్ కి సమాచారం ఇవ్వాలి అని తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమం గురించి ఎంపీడీవో పార్వతి మాట్లాడుతూ గ్రామస్థాయి



మీటింగ్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చూసుకుంటామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఐకెపి, హెల్త్, పంచాయతీ సెక్రటరీలు , ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఎన్ రాధ, ఎం విజయలక్ష్మి, డి చిట్టెమ్మ, అంగన్వాడి టీచర్స్ పద్మ, సుశీల, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు...ప్రచురణ నిమిత్తం పత్రికా విలేకరుల గార్లకు!

# భీమదేవరపల్లి మండలంలో బెల్టు షాపుల దందా హవా

- 24 గంటలు తెరిచే ఉన్న పట్టించుకోని అధికారులు
- రాత్రి 9 గంటలకే వైన్ షాపులు బంద్
- మద్యం ప్రియులకు ఇబ్బంది

**భీమదేవరపల్లి**

**నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 23 సోమవారం:)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ప్రతిరోజు నిత్యం బెల్ట్ షాపుల దంద జోరుగా సాగుతుంది ఎలాంటి నిబంధనలు పాటించకుండా రాత్రి పగలు అనే తేడా లేకుండా నడుస్తున్న షాపులను పట్టించుకోని అధికారులు అంతేకాకుండా కుటుంబంలో చిన్నపాటి గొడవ జరిగిన దగ్గర్లో ఉన్న బెల్ట్ షాప్ లో వెళ్లి మద్యం సేవించడం వలన గొడవలు మరింత సుదురుతున్నట్లు కుటుంబాలను చేస్తున్న బెల్ట్ షాపులను అధికారులు విఫలమవుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు చేస్తున్నారు బెల్ట్ షాపులే ధనరాజ్ అనే ద్వేయంగా వైన్ షాపులను రాత్రి 9 గంటలకే మూసి వేస్తున్నారు దీనితో మద్యం ప్రియులు బెల్ట్ షాపులోకి వెళ్లి అధిక ధరలతో కొనుగోలు చేయడం తప్పడం లేదు అంతేకాక ముల్కనూర్ లో మూడు బ్రాందీ షాపులు ఉండవలసి ఉండగా సిండికేట్ అయిన బ్రాందీ షాప్ యజమానులు రెండు బ్రాందీ షాపులు మాత్రమే నిర్వహిస్తున్నారు మూడవ బ్రాందీ షాప్ స్థానంలో బెల్ట్ షాపులకు సరఫరా చేసే గోదంగా మార్చారు అయినప్పటికీ సంబంధిత ఎక్సైంజ్ శాఖ అధికారులు పట్టించకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి వెంటనే బ్రాందీ షాప్ యాజమాన్యంపై చర్యలు తీసుకుని మద్యం ప్రియులకు అన్ని రకాల సంబంధించిన మధ్యాన్ని సరఫరా చేయాలని మరియు




బస్టాండ్ అంబేద్కర్ కూడలి లోని ఉన్న మద్యం తొలగించాలని ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతంలో బ్రాందీ షాప్ ఉండడం వలన పలు ప్రమాదాలకు ప్రజలు గురి అవుతున్నారని తక్షణమే బస్టాండ్ సమీపం నుండి వైన్సును ప్రధాన రహదారికి దూరంగా తరలించి ప్రమాదాల బారిన ప్రజలు పడకుండా ఉండాలని గ్రామస్తులు కోరారు.

# మియాపూర్ డివిజన్‌లో 2వ వారం పెబుల్స్ బే, ఎఫ్ సి ఐ కాలనీ లలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

**మియాపూర్ నీలగిరి వార్త ..**

మియాపూర్ లో కొత్తగా ఏర్పాటైన 240వ డివిజన్ పరిధిలో "పెబుల్స్ బే, ఎఫ్ సి ఐ కాలనీ లలో క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమం రెండో వారం భాగంగా ఈ రోజు (ఫిబ్రవరి 22, ఆదివారం) ఉదయం 8 గంటలకు పెబుల్స్ అపార్ట్మెంట్స్ నుండి ప్రశాంత్ నగర్ రోడ్ మరియు ఎఫ్ సి ఐ కాలనీ వరకు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం కాలనీ మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, రోడ్లపై చెత్త వేయకుండా చెత్తరహిత వాతావరణాన్ని ఏర్పరచడం, అలాగే తడి చెత్త పొడి చెత్త వేర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించడం. స్థానిక నివాసితులు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు ప్రగతి ఎంక్లేవ్ అధ్యక్షులు అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, ఇలాంటి "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమాలను ప్రతి ఆదివారం ఒక్కో కాలనీలో నిరంతరంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే శాశ్వత మార్పు సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ నివాసితులు వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, శ్రీనివాస్, కృష్ణప్రసాద్, ఎం.ఎల్.ఎన్ రెడ్డి, వెంకటేష్, రంజిత్, శశాంక్, మల్లేష్, సత్యనారాయణ, లక్ష్మి, సునీత,అనిత ఎఫ్ సి ఐ కాలనీ సభ్యులు శంకర్, విజయ్,పెంచల్ రెడ్డి,కిరణ్




కుమార్,భార్గవ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మరియు ఎ ఆర్ పి టీమ్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరిగా, కాలనీలోని ప్రతి కుటుంబం పరిశుభ్రత పట్ల బాధ్యత తీసుకుని, "స్వచ్ఛ మియాపూర్ హరిత మియాపూర్" లక్ష్యంగా ముందుకు సాగాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# కుత్బుల్లాపూర్ గ్రామం లో 60 అడుగుల రోడ్ విస్తరణ ఎప్పుడు ?

**- ఆకుల సతీష్ టీం ఆధ్వర్యంలోప్రజావాణి లో పిర్యాదు**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ గ్రామం లో 60 అడుగుల రోడ్ విస్తరణపనులపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు .సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజావాణి కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ గ్రామంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 60 అడుగుల రోడ్ విస్తరణ పనులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ టీం ఆధ్వర్యంలోప్రజావాణి లో పిర్యాదు డిప్యూటీ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించారు.కుత్బుల్లాపూర్ గ్రామం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంఅని జనాభా పెరుగుదలతో పాటు వాహన రద్దీ కూడా పెరిగింది. అయితే



To
The Deputy Commissioner
Jeedimetla Circle,
cyberabad muncipal corporation.

Date:23/02/2026

Subject: Request for Immediate Action on Long Pending 60-Feet Road Extension in Quthbullapur Village.

Respected Sir/Madam,

I would like to bring to your kind attention the long-pending issue of the proposed 60-feet road extension in Quthbullapur Village, which has been awaiting execution for many years. Quthbullapur is an old village with a rapidly increasing population, and during peak traffic hours, residents face severe inconvenience due to the narrow road.

It is understood that compensation cheques were issued to some landowners by Greater Hyderabad Municipal Corporation (GHMC). However, many eligible landowners have not yet received their compensation. I request the concerned authorities to identify, through the Town Planning Department, the list of landowners who have not been issued compensation cheques and take necessary steps to resolve the matter at the earliest.

Further, I kindly request you to direct the Engineering Section to call for tenders and proceed with the development of the 60-feet road as originally planned. The early commencement of road work will greatly benefit the public and ease traffic congestion in the area.

I sincerely request the concerned officers to treat this matter as urgent and initiate the road work without further delay.

Thanking you.

Yours faithfully,
Nalla Jay Shanker Goud
Phone: 9052040888
Official Spokesperson, Bharatiya Janata Party
Medchal–Malkajgiri district

Copy to:
The Zonal Commissioner – for necessary action and follow-up.
The Deputy Commissioner Jeedimetla Circle

రోడ్డు విస్తరణ పనులు సంవత్సరాలుగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ సమస్యలు అధికమవుతున్నాయి. ఇప్పటికే కొంతమంది భూస్వాములకు పరిహారం చెల్లింపులు జరిగి



నప్పటికీ, ఇంకా పలువురు అర్హులైన భూస్వాములకు పరిహారం అందలేదన్నారు . అందువల్ల టౌన్ ప్లానింగ్ విభాగం ద్వారా పెండింగ్‌లో ఉన్న భూస్వాముల జాబితాను గుర్తించి, తక్షణం పరిహారం చెల్లింపులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేసామని తెలిపారు. అలాగే ఇంజినీరింగ్ విభాగం ద్వారా వెంటనే టెండర్లు పిలిచి, 60 అడుగుల రోడ్ పనులను ప్రారంభించాలని కోరారు . ఈ రహదారి విస్తరణ పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్ టీం ఆధ్వర్యంలో నల్ల జై శంకర్ గౌడ్, పులి బలరాం, అరుణ్ రావు, శ్రీనివాస్ గౌడ్ & కంది శ్రీరాములు గారు తదితరులు పాల్గొన్నారు. అధికారులు ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తూ ఈ ప్రెస్ నోట్ విడుదల చేయడమైనది.

# ఎక్మామిడి గ్రామంలో దర్జాగా మద్యపానం విక్రయం

**- అమ్మకూడదని ఎన్నిసార్లు వినతిపత్రం అందించిన పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు నాయకులు**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవబుపేట్ మండలం**

మామిడి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా దర్జాగా దుకాణాలలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి పట్టించుకునే నాధుడు కరువయ్యాడని గ్రామస్తులు వాపోతున్నారు అదేవిధంగా గత నూతన సర్పంచి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహించకూడదని గ్రామపంచాయతీ సెక్రటరీ గారి ఆధ్వర్యంలో తీర్మానం ఇవ్వడం జరిగింది కానీ ఆ తీర్మానాన్ని పట్టించుకునే నాధుడి కరువైయాడని గ్రామస్తులు పేర్కొన్నారు అదేవిధంగా గ్రామంలో మద్యం తాగి బీద కుటుంబాలలో ఎంతో ఇబ్బందులకు గురవుతున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయని ఆ కుటుంబాలు మందుకు బానిస అయ్యి సంసారాలు కరాబ్ అవుతున్న పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడని పేర్కొన్నారు గ్రామంలో అధికారుల అండ దండాలతో దర్జాగా బెల్టు షాపులు నిర్వహిస్తున్న వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా వాళ్లకి సపోర్ట్ చేసి మరీ మందును అందిస్తున్న నాయకులకు సరియైన అవగాహన ఉండి కూడా ఇలాంటి చెడు పనులకు సపోర్ట్ చేయడం ఎంతవరకు న్యాయమని గ్రామ ప్రజలు అంటున్నారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ



కి మందు అమ్మ కూడదని ఎన్నిసార్లు వినతిపత్రం ఇచ్చిన పట్టించుకోవడం లేదు ఇదేంటని అడిగితే సర్పంచ్ తో చెప్పిన గాని సరియైన సమాధానం ఇవ్వడం లేదని సెక్రెటరీ సమాధానం ఇస్తున్నారు. జనరల్ బాడీ మీటింగ్ లో మద్యపానం పై చర్చించి లెటర్ రాసి సంతకాలు చేయమంటే గ్రామ సర్పంచి ఆధ్వర్యంలో సంతకాలు చేయకుండా అలాగే పంపించడం జరిగిందని ఎవరి అండదండలతో మద్యపానం అమ్ముతున్నారు గ్రామ ప్రజలకు అర్థమవుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ మల్లన్న స్వామి జాతరలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ సర్కిల్ పరిధి బహదూర్పల్లి డివిజన్ లోని శ్రీశ్రీశ్రీ మల్లన్న స్వామి జాతర మహోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ... మల్లన్న స్వామి ఆశీస్సులతో చేపట్టిన ప్రతి పనిలో విజయం చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, తాజా మాజీ కౌన్సిలర్లు మైసిగారి వెంకటేష్, ఎల్లుగారి సత్యనారాయణ, సాయి యాదవ్, శివనూరి మల్లేష్, మాజీ సర్పంచ్ కొమురయ్య యాదవ్, ప్యాక్స్ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, దుండిగల్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, ప్యాక్స్ డైరెక్టర్ సత్యనారాయణ యాదవ్, సీనియర్ నాయకులు బాల్ రాజ్ యాదవ్, దుండిగల్ సర్కిల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ శివ యాదవ్, వార్డు ప్రెసిడెంట్ శ్యామ్, నాయకులు కృష్ణ యాదవ్, కుమార్ యాదవ్, సగ్గిడి పద్మారావు, సత్యం, నర్సింగ్ గౌడ్, శివనూరి జనార్దన్, చిన్న వెంకటేష్, జనార్దన్, యాదయ్య, ద్వారక, మరియు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## "ఎన్నా చెరువు" కంచె నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**- స్థానిక కాలనీవాసులకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించేలా చెరువును సుందరీకరించాలని అధికారులకు ఆదేశం.**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 132 - జీడిమెట్ల డివిజన్ "ఎన్నా చెరువు" కంచె నిర్మాణ పనులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిశీలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... చెరువు పైవున్న రోడ్డును స్థానిక కాలనీ వాసులకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేసి, రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను పక్కకు మార్చి కంచె నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. చెరువులో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే మురుగు కలవకుండా ప్రత్యామ్నాయ మార్గాలను చర్యలను చేపట్టి ఎన్నా చెరువులో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసే విధంగా చెరువును సుందరీకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ రామకృష్ణ, డిఈ వీరారెడ్డి, ఏఈఈ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర నగర్ కాలనీ సీనియర్ సిటిజన్ భవనం నిర్మాణానికి కృషి

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన వెంకటేశ్వర కాలనీ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి కాలనీ సమస్యలపై వినతులు అందజేశారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన వెంకటేశ్వర నగర్ కాలనీ సీనియర్ సిటిజన్ భవనం పనులను తిరిగి ప్రారంభిచేలా కృషి చేయాలనీ కాలని సభ్యులు ఎమ్మెల్యే ను కోరారు. ఈమెరకు ఎమ్మెల్యే నిర్మాణానికి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే అసంపూర్తిగా ఆగిపోయిన నిర్మాణం పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు లు సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి రాజకుమార్,సభ్యులు శంకర్, రాంచందర్,మరియు పారిశ్రామిక వేత్త తొర్ర విష్ణు తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## రాజీవ్ గృహ కల్పలో ప్లాట్ల కబ్జాలను అరికట్టాలి

**- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. యేసు రత్నం.**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్ రాజీవ్ గృహ కల్ప జరుతున్న అవినీతి పై మేడ్చల్ –మల్కాజ్గిరి జిల్లాలో ప్రజావాణి సమస్య పరిస్కారం చేయాలనీ సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. యేసు రత్నం, సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్ రాజీవ్ గృహ కల్పలో దాదాపు యాభై ప్లాట్లు ఖాళీగా వున్నాయి అని వారు గుర్తు చేశారు. వాటిని స్థానికంగా కొంత మంది కబ్జా చేశారు అని , ప్రస్తుత సమాజంలో కబ్జాదారులు వేటిని వదలకుండా ప్రతిదీ కబ్జా చేస్తున్నారు. కనుక రాజీవ్ గృహ కల్ప కబ్జాకు గురిరైనా యాభై ప్లాట్లను వెంటనే పేద ప్రజలకు కేటాయించాలని వారు కోరారు. అలాగే రాజీవ్ గృహ కల్ప ప్రక్కన వున్న స్థలంలో స్థానిక ప్రజలు స్మశానవటిగా ఉపయోగించే వారు కనుక అటి స్మశాన వాటికను గుర్తించి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బక్క మల్లేష్, పొన్నకంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.






## షాద్ నగర్ పట్టణంలో విద్యుత్ మరమ్మతులు

**- విద్యుత్ సరఫరాలో అంతరాయం**

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు24.02.2026 జూ(మంగళవారం) ఉదయం 11:00 నుండి 05:00 గంటల వరకు 33ఎం/11కేవీ షాద్ నగర్ సబ్ స్టేషన్ నందు మరమ్మతుల కారణంగా మరియు ట్రీ కట్టింగ్ పనుల కారణముగా షాద్ నగర్ పట్టణంలోని అన్ని కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండబోదని పట్టణ విద్యుత్ శాఖ ఏఐ వినోద్ తెలిపారు. అదేవిధంగా ఫరూక్ నగర్, నాగులపల్లీ, రాసమల్లగుడేము, సొలిపూర్, సాయిబాలాజీ టౌన్ షిప్ గ్రామాలు , ప్రాంతాలలో సైతం విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. అందరు వినియోగారులు సహకరించగలరనీ విద్యుత్ శాఖ అధికారులు కోరారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న సాంబయ్య కి కనకమామిడి నరేందర్ గౌడ్ ఆర్థిక సాయం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ అంబేద్కర్ నగర్ కు చెందిన సాంబయ్య ఆరోగ్యం బాగా లేక కూకట్ పల్లి రామ్ దేవ్ రావు హాస్పిటల్ లో ఉన్నాడని తెలుసుకొని కనక మామిడి నరేందర్ పరామర్శించారు అనంతరం డాక్టర్ తో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం సుహృత్ ట్రస్ట్ ద్వారా 20000/- రూపాయల చెక్ ను ఇచ్చారు. ఈ సందర్భంగా కనకమామిడి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ సాంబయ్య కుటుంబానికి ఇంకా ఏమైనా అవసరం ఉన్న ఆదుకుంటామని, నేనున్నానని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. సాంబయ్య కుటుంబ సభ్యులు నరేందర్ గౌడ్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



# బీఆర్ఎస్‌లో చేరిన ఎన్ఎస్ యుఐ విద్యార్థులు

- పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువా

**తాండూరు, ఫిబ్రవరి 23 నీలగిరి వార్త:**

బీఆర్ఎస్‌లో ఎన్ఎస్ యుఐ విద్యార్థులు చేరారు. సోమవారం ఎన్ఎస్ యుఐ నాయకుడు మజర్ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి విద్యార్థులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.యువత భాగస్వామ్యంతో పార్టీలో మరింత ఉత్సాహాన్ని తీసుకొస్తుందని,పార్టీ బలోపేతానికి విద్యార్థుల పాత్ర కీలకమని పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు.విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకోవచ్చు పార్టీ పరిష్కారాన్ని కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు తో పాటు ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# విజయీభవ: మురళీమోహన్ అప్పి అభినందనలు

**నీలగిరి వార్తా ప్రతినిధి షాద్ నగర్**

"షాద్ నగర్ పురపాలక సంఘం 27వ వార్డు కౌన్సిలర్ గా నూతనంగా ఎన్నికైన నా ఆత్మీయ మిత్రులు, నిరంతరం ప్రజా సేవలో తపించే వ్యక్తి మురళీమోహన్ అప్పి గారికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు.మీపై నమ్మకంతో వార్డు ప్రజలు అందించిన ఈ విజయం, మీ నిబద్ధతకు మరియు సేవా గుణానికి నిదర్శనం. రాబోయే రోజుల్లో 27వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతూ, ప్రజల సమస్యల పరిష్కారంలో మీరు ముందుంటారని ఆశిస్తున్నాను. మీ నాయకత్వంలో వార్డు మరింత అభివృద్ధి పథంలో పయనించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను." అని సామాజిక కార్యకర్త నీల రవీందర్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గా జవాడ యశ్వంత్ రాజ్ జగన్ తదితరులు పాల్గొన్నారు.



# మురారిపల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సందర్శించిన ఎంపీ ఈటల రాజేందర్

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

- నేను ఇక్కడికి రావడం ఐదవ సారి. - -ఎన్నిసార్లు చెప్పినా అధికారుల్లో స్పందన లేదు . - -వీరికి కరెంటు లేదు. - -డ్రైనేజ్ వ్యవస్థ లేదు. - -మంచినీటి సరఫరా లేదు. - -లిఫ్టులు పనిచేయవు. - -చాలా సివిల్ వర్క్స్ పెండింగులో ఉన్నాయి. - -ఇక్కడికి రావడానికి రవాణా సౌకర్యం సరిగా లేదు. - -ఇల్లు ఇచ్చినా ఉండడానికి అనువుగా లేకపోవడంతో వేరు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. - -వారం రోజుల్లోగా ఈ సమస్యలకు పరిష్కారం చూపాలి. - -లేదంటే ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధం అవుతామని హెచ్చరిస్తున్నాం అని ఈటల రాజేందర్ తెలిపారు. - -సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు వారికి అండగా ఉంటామని ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు.



# అనాథ యువతకు ఉద్యోగాల కల్పన

విమానయాన రంగంలో నైపుణ్య శిక్షణ

ఉపాధి బాధ్యత కూడా ప్రభుత్వానిదే అన్న సీతక్క

**హైదరాబాద్,ఫిబ్రవరి23 నీలగిరి వార్త ప్రతినిధి**

అనాథ పిల్లల ఉద్యోగ కల్పనపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా జీఎంఆర్ ఎయిర్‌పోర్టు అథారిటీ, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీతో (ఫిక్కీ) తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ ఒప్పందాలు కుదుర్చుకుంది. సచివాలయంలో మంత్రి సీతక్క సమక్షంలో కీలక ఒప్పందాలు జరిగాయి. ప్రభుత్వ సంరక్షణలో ఉన్న అనాథ యువతకు విమానయాన రంగంలో నైపుణ్య శిక్షణ కల్పన దిశలో ఒప్పందాలు జరిగాయి. ఎయిర్‌పోర్టు ఆపరేషన్, కార్గో, గ్రౌండ్ హ్యాండ్లింగ్ వంటి కోర్సుల్లో దశల వారీగా శిక్షణ ఇవ్వనున్నాయి. శిక్షణ ద్వారా అనాథ యువతకు ప్రైవేట్, అంతర్జాతీయ స్థాయి విమానయాన సంస్థల్లో ఉద్యోగాలు కల్పించ నున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని 2026 మార్చి నుంచి శంషాబాద్‌లోని జీఎంఆర్ ఏరో అకాడమీలో ప్రారంభించనున్నారు. ప్రభుత్వ సంరక్షణలో, శక్తి సదన్‌లో ఉంటున్న అనాథ యువతకు ఉద్యోగ అవకాశాల లక్షంగా శిక్షణ ఇవ్వనున్నారు. పాలిటెక్నిక్ చదువుతున్న అనాథ అమ్మాయిలకు ఫిక్కి నిర్వాహకులు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు.

# మల్కాజిగిరి అభివృద్ధి కోసం మున్సిపల్ కమిషనర్ తో భేటీ ఎమ్మెల్యే

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

మల్కాజిగిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం మున్సిపల్ కమిషనర్‌తో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి భేటీ మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు మరియు పలు కాలనీల సంక్షేమ సంఘాల నాయకులతో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు వినతి పత్రాలు సమర్పించరు ఈ సందర్భంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న తక్షణం చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే స్పష్టమైన సూచనలు చేశారు.చర్చించిన ముఖ్య అంశాలు: అదనపు ఏవో సి రోడ్ల నిర్మాణం సిఆర్ఎంపి కింద రోడ్ల నిర్మాణం మచ్చ బొల్లారం డివిజన్‌లోని ఏడు కాలనీలకు సంబంధించిన ట్రంక్ మెయిన్ నిర్మాణం చెరువుల ఆధునికరణ, పరిరక్షణ చర్యలు ఆర్కే పురం ఫ్లైఓవర్ నిర్మాణానికి రీ-అలైన్‌మెంట్ చేసి పల్లవి విల్లా అపార్ట్‌మెంట్ వాసులకు మేలు కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచన డిఫెన్స్ భూమిలో నివసిస్తున్న 16 మంది పేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు అసంపూర్ణంగా ఉన్న కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పూర్తి చేయడం మచ్చ బొల్లారం డివిజన్‌లోని హిందూ స్మశాన వాటికను పరిరక్షించి, అక్కడ ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్‌ను తక్షణం తరలించడం హిందూ, ముస్లిం స్మశాన వాటికలలో మౌలిక వసతులు కల్పించడం మరియు పరిరక్షణ చర్యలు పారిశుద్ధ్య కార్మికులను జనాభా ప్రాతిపదికన నియమించడం సీసీ రోడ్లు, బాక్స్ డ్రైన్లు, పార్కులు వంటి అభివృద్ధి పనులకు తక్షణ మంజూరు చేయాలి జీహెచ్ఎంసీ లిమిటేషన్ మార్పుల నేపథ్యంలో ప్రజల సౌలభ్యం కోసం సర్కిల్ కార్యాలయాల్లో డివిజన్ సరిహద్దుల సవరణ ఎమ్మెల్యే మల్కాజిగిరి నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి పరచడం తన ప్రధాన లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారానికి



అధికారులతో సమన్వయం చేస్తూ ముందుకు సాగుతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్,జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, అమీనుద్దీన్, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, ఉస్మాన్, గౌస్ ఇమ్రాన్, శ్రీధర్ గౌడ్, ఇబ్రహీం, హేమంత్ పటేల్, మారుతి ప్రసాద్, పవన్, ప్రశాంత్ రెడ్డి, జె.కే. సాయి కృష్ణ గౌడ్, బంటి, జనార్ధన్, అరవింద్, రాజేష్ గౌడ్, వెంకటేష్ తదితరులు, అలాగే సంబంధిత కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ హయత్నగర్ కళాశాలలో మెగా జాబ్ డ్రైవ్లో యాభై రెండు మంది విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలు జారి






**హయత్ నగర్ నీలగిరి వార్త ;**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో సోమవారం మెగాజాబ్ మెళా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఇంగ్లీష్ విభాగం, కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్, మరియు తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ సంయుక్తంగా ాాాూాూ ఫౌండేషన్ సహకారంతో ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కళాశాల విద్యార్థులు మరియు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిర్వహించాయి. విప్రో, కామెట్, రామోజీ ఫిల్మ్ సిటీ, కామెట్ స్టాఫింగ్, జస్ట్ డయల్, నవతా, ముత్తూట్ ఫినాన్స్, ఎ= స్క్వేర్ మరియు ఎ= కో వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి. వందలాది మంది విద్యార్థులు ఇంటర్వ్యూలు మరియు రిక్రూట్‌మెంట్ ప్రక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం వృత్తి పురోగతి మరియు పరిశ్రమతో పరస్పర చర్య కోసం ఒక డైనమిక్ వేదికను సృష్టించింది, విద్యార్థుల ఉపాధి మరియు వృత్తిపరమైన వృద్ధికి కళాశాల యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.రంగారెడ్డి జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, జూనియర్ ఎంప్లాయ్మెంట్ అధికారి రవీందర్ అతిథిగా హాజరై ఉపాధి యొక్క ప్రాముఖ్యతను మరియు ప్రైవేట్ రంగంలో అవకాశాలను పొందడానికి వారి నైపుణ్యాలను సుసంపన్నం చేసుకోవా ల్సిన అవసరాన్ని వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్ బాబు తమ లక్ష్యాలను చేరుకోవడానికి పని సంస్కృతిని పెంపొంది ంచుకోవాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. వృత్తి జీవితంలో రాణించేందుకు అవకా శాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. 302 మంది విద్యార్థులు ఈ డ్రైవ్‌లో పాల్గొనగా, 100 మందికి పైగా అభ్యర్థులు ఎంపికయ్యారు.52 మంది విద్యార్థులు నియామక పత్రాలను తీసుకున్నారు. ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ సుమన్ మాట్లాడుతూ విద్యార్థులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, క్రమంగా వారి వృత్తిలో ఎదగాలని సూచించారు. డాక్టర్ ఎ. దుర్గప్రసాద్, కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ అధికారి, ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంగ్లీష్ విభాగం మరియు కో-ఆర్డినేటర్ డాక్టర్ డి. మక్లా, విద్యార్థులను జాబ్ డ్రైవ్‌లో చురుకుగా పాల్గొని వృత్తిని అభివృద్ధి చేసుకోవాలని ప్రోత్సహించారు.వైస్ ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్ రెడ్డి, వి. ఇందిర,ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ మధు ధర్మపురి, లక్ష్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ సుమన్, రవికుమార్, డాక్టర్ జి. ప్రవీణ్ కుమార్, డాక్టర్ కృష్ణ మోహన్, డాక్టర్ పి. విజయలక్ష్మి, పి. విద్యాసాగర్, డాక్టర్ యాదగిరి రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డి బాలనరసింహ, డాక్టర్ వి. శేఖర్, డాక్టర్ పి. రమాదేవి, డా సుబ్రమణ్యం, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ, ది. రమాదేవి డాక్టర్ అపర్ణ చతుర్వేది, డాక్టర్ నాగేంద్ర, తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ మెంటార్ వి. నాగరాజు, అధ్యాపకులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎస్‌పీటీయు సమీప డంప్ యార్డ్‌ను తక్షణం తరలించాలి

- నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్‌కి జర్నలిజం విద్యార్థుల వినతిపత్రం సమర్పణ..

**కూకట్ పల్లి నీలగిరి వార్త**

సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన చెత్త డంప్ యార్డ్‌ను తక్షణమే అనుకూల ప్రదేశానికి తరలించాలని డిమాండ్ చేస్తూ జర్నలిజం విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రతినిధుల బృందం ఈ రోజు కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో టి.లక్ష్మణ్ గౌడ్ ప్రధానంగా పాల్గొని విశ్వవిద్యాలయం పరిసర ప్రాంతంలో డంప్ యార్డ్ కారణంగా తీవ్ర దుర్వాసన, వాయు కాలుష్యం,దోమలు మరియు వ్యాధికారక పరిస్థితులు నెలకొంటున్నాయని, విద్యార్థుల ఆరోగ్యానికి శాంతమైన విద్యావాతావరణానికి ఇది ముప్పుగా మారిందని తెలిపారు. విశ్వవిద్యాలయం సమీపంలో చెత్త నిల్వ చేయడం పర్యావరణ ప్రజారోగ్య ప్రమాణాలకు విరుద్ధమని, సమస్యను తక్షణమే పరిష్కరించడం మున్సిపల్ అధికారుల బాధ్యత అని. డంప్ యార్డ్‌ను విద్యార్థులు, అధ్యాపకులు మరియు ప్రాంత వాసుల ఆరోగ్యాన్ని కాపాడే విధంగా, పర్యావరణ ప్రమాణాలకు అనుగుణమైన ప్రాంతానికి తరలించాలని విఘ్నప్తి ని అందచేశారు .విద్యార్థుల ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్‌కి కింద సూచనలను సమర్పించారు.ప్రతి కేంద్రంలో క్రమపద్ధతిగా శుభ్రత మరియు సీసీటీవీ పర్యవేక్షణ నిర్వహించాలి.తాత్కాలికంగా దుర్వాసన నివారణ చర్యలు చేపట్టాలి. శాశ్వత పరిష్కారం కోసం ప్రత్యామ్నాయ స్థలం గుర్తించి డంప్ యార్డ్‌ను తరలించాలి.ఈ




సందర్భంగా లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ సమస్యపై సమయానుకూలంగా స్పందించాలనీ విజ్ఞప్తి చేశారు.వినతిపత్రాన్ని స్వీకరించిన కమిషనర్ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చినట్లు విద్యార్థులు తెలిపారు.ఈ కార్యక్రమములో రామకృష్ణారెడ్డి,యం.పి కేశవమూర్తి,ఏఐఎస్ఓ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జి.రమేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యను పరిష్కరించండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి

ఉమా మహేష్.

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

నేడు ప్రజావాని సందర్భంగా సిపిఐ నాయకులు ఐడిపిఎల్ లోని వాటర్ వర్క్స్ కార్యాలయంలో నీటి సమస్యపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మండలం పరిధిలో మంచి నీటి సరఫరా గతంలో నిర్దిష్ట సమయంలో సరఫరా జరిగేదని కానీ గత కొన్ని వారాలుగా సమయపాలన పాటించకుండా ఇష్ట రితిన విడుదల చేస్తున్నారని దీని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.అదే విధంగా గతంలో గంటన్నర,రెండు గంటలు నీటిని సరఫరా చేస్తే నేడు కేవలం అర్ధగంట మాత్రమే విడుదల చేస్తున్నారాని దీని వల్ల ప్రజలు నీటి కొరతతో ఇబ్బందులకు గురవు తున్నారని కావున వెంటనే పైన పేర్కొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. జనరల్ మేనేజర్ మాధవి గారు వచ్చే వారం లోపు సమస్యను పరిష్కరిస్తానని అన్నారు లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని సిపిఐ నాయకులు అధికారికి చెప్పడం జరిగింది.



ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండలం కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శి రాములు,శాఖ కార్యదర్శి సహదేవ రెడ్డి, వెంకటేష్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు,మాజీ కౌన్సిలర్ నర్సయ్య,సిపిఐ నాయకులు మల్లేష్, యాదయ్య, బాబు, శ్రీను, ఇమామ్,రాజేశ్వర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట మున్సిపాలిటీలో ప్రారంభమైన అభివృద్ధి యజ్ఞం

సూర్యాపేట మరింత సుందరీకరనే లక్ష్యం - నిధులకు వెనుకడం.. నాణ్యతలో రాజీపడం
- సూర్యాపేటను మరింత సుందరంగా తీర్చిదిద్దుకుందాం
- అందరి భాగస్వామ్యంతో భవిష్యత్తు తరాలకు అందమైన పట్టణాన్ని అందిద్దాం- ప్రణాళికా బద్దంగా పారిశుద్ధ్య పనులు - త్వరితగతిన అండర్ గ్రౌండ్,డ్రైనేజీ నిర్మాణపు పనులు పూర్తి
- వారం రోజుల్లో ముఖ్యమంత్రిని కలుస్తున్నాం - ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కొరబోతున్నాం
- మంత్రులు ఉత్తమన్న, లక్ష్మణ్ కుమార్, ఎంపీ రఘువీర్ రెడ్డిల సహకారంతో అభివృద్ధి
- 50 లక్షల వ్యయంతో 46,47 వార్డులలో నాలా కల్వర్టు,సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా రూ.50 లక్షల నిధులతో నాలా కల్వర్టు పనులను చేపడుతున్నామని, త్వరలోనే పనులు చేపట్టి రెండు నెలల్లో పూర్తి చేస్తామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ల రోడ్డులోని నాలా కల్వర్టు పనులకు 47వ వార్డు కౌన్సిలర్,



మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ మున్సిపల్ అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కల్వర్టు నిర్మాణం లేకపోవడంతో ముఖ్యంగా స్కూల్, కాలేజి విద్యార్థులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.అనంతరం 47వ వార్డులోని వాసవి కన్యకపరమేశ్వరి గుడి వెనుక వీధిలో సీసీ రోడ్డు, సీపీఎం పార్టీ కార్యాలయం వెనుక వీధిలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజద్ అలి, మున్సిపల్ కౌన్సిలర్ నాగుల వాసు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరు వెంకన్న గౌడ్, అయూబ్ ఖాన్, రాచకొండ శ్రీనివాస్, దంతాల సాయి నవీన్, దంతాల వీరయ్య, అంతటి జానీ, బషీర్, సాజిద్, పిడమర్తి ఉపేందర్, నరేందర్ నాయుడు, పిల్లల నాగరాజు, కుమ్మరికుంట్ల కిషోర్, వార్డు ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గోగువారిగూడెం గంగమ్మ తల్లి జాతర సందర్భంగా వాటర్ పాకెట్స్ పంపిణీ

- వేదశ్రీ జ్యువెలర్స్, జిల్లేపల్లి లిఖిత సంతోష్

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ ఫిబ్రవరి 23**

యాదవుల ఆరాధ్య దైవం, కోరిన కోరికలు తీర్చే దైవం గోగువారి గూడెం గంగమ్మ తల్లి జాతర సందర్భంగా మిర్యాలగూడ గూడెం కి చెందిన వేదశ్రీ జ్యువెలర్స్ వారు భక్తులకు సుమారు 5000 మందికి వాటర్ పాకెట్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు వేములపల్లి పుట్టలసందీప్ కుమార్, గోగువారిగూడెం సర్పంచ్ కొండా అరుణ –సోమయ్య , గోగు వారి గూడెం బి ఆర్ఎస్ గ్రామ శాఖ మట్టిపల్లి మట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మహనీయ కళాకారులకు ఆత్మీయ అభినందన సన్మాన సభ

ఇటీవల సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ గడ్డిపల్లి గ్రామంలో జరిగిన జిల్లాస్థాయి భక్తి భజన పోటీలలో హుజూర్ నగర్ పట్టణానికి చెందిన శ్రీ అన్నమయ్య భజన మండలి ప్రథమ బహుమతిని,శ్రీ గీతాగోవిందం భజన మండలి ద్వితీయ బహుమతి గెలుపొందిన సందర్భంగా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని స్వయంవ్యక్త శ్రీ కనకదుర్గా సేవా సమాజం ఆధ్వర్యంలో సోమవారం బాచిమంచి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సన్మాన సభ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి నూతన మున్సిపల్ పాలకమండలి చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి,10వ,వార్డు కౌన్సిలర్ చెన్నగాని సైదులు, 3వ,వార్డు సులువ చంద్రశేఖర్ నాగలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై భజన మండలి సభ్యులను ఘనంగా సత్కరించారు.

మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు,ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి,10వ,వార్డు కౌన్సిలర్ చెన్నగాని సైదులు,3వ,వార్డు కౌన్సిలర్ సులువ చంద్రశేఖర్ నాగలక్ష్మి మాట్లాడుతూ అంతరించిపోతున్న హిందూ సనాతన సాంప్రదాయ ధర్మాన్ని కాపాడుట కొరకై భజన బృందాలు చేస్తున్న సేవ వెలకట్టలేనిదని,తమ సహాయ సహకారాలు కళాకారులకు అన్నివేళలా ఉంటాయని, భక్తితో పాటుగా దేశభక్తిని కూడా భజనల ద్వారా ప్రజలలోనికి తీసుకువెళ్లాలని అన్నారు. ముందుగా స్వయం వ్యక్త శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు,ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి,చన్నగాని సైదులు,సులువా చంద్రశేఖర్ నాగలక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ కనకదుర్గ సేవా సమాజం నిర్వాహకులు బాచిమంచి వెంకటేశ్వర్లు ధర్మపత్ని అనంతలక్ష్మి హుజూర్ నగర్ మున్సిపాలిటీ నూతన చైర్మెన్ గా ఎన్నికైన దొంతగాని శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు, ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి,పదో వార్డు కౌన్సిలర్ చన్నగాని సైదులు,మూడో వార్డు కౌన్సిలర్ సులువ చంద్రశేఖర్ నాగలక్ష్మి లను వేద,స్మార్త పండితులు వేద ఆశీర్వాదాన్ని చేశారు.అనంతరం శ్రీ కనకదుర్గ అమ్మవారి శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.అటు పిదప తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రంగస్థలం కళాకారులు దొంతగాని సత్యనారాయణ,






స్పందన నాట్య కళా మండలి అధ్యక్షుడు కొట్టు లక్ష్మీనారాయణ(బాబు)బాచిమంచి వెంకటేశ్వర్లు (కొండయ్య) ధర్మపత్ని అనంతలక్ష్మి,చప్పిడి బిక్షం,ఆకుల రాము, రజని,వెన్న పద్మ,దామెర అనంతలక్ష్మి, ఆరేపల్లి సరస్వతి,పెద్ది పుష్ప,రమణ, రంగమ్మ,సుబ్బమ్మ,జొన్నలగడ్డ గోవిందు, నాగలక్ష్మి,దేవరం సురేష్ రెడ్డి, పులిచింతల సత్యనారాయణ రెడ్డి,కంచర్ల అరవింద్ రెడ్డి,తాటి నరేందర్ రెడ్డి,తాటి శేఖర్ రెడ్డి, ప్రవీణ్,వెంకన్న,హరి,ఆండాలు,అంచుల లక్ష్మి,ఉప్పల బద్రీనాథ్,కీతా సత్యనారాయణ,గూడెపు వీరబాబు,కటారి వెంకన్న, కట్టవారిగూడెం శ్రీ సీతారామాంజనేయ భజన బృందం సభ్యులు,విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# డిపి మ్యూజిక్ యూట్యూబ్ సిల్వర్ బటన్ ని ఓపెన్ చేసిన మాజీ మంత్రి మల్లారెడ్డి

**దేవరకొండ నీలగిరి వార్త**

పల్లెదనం ఉట్టిపడే విధంగా ఫోక్ సాంగ్ రూపొందించడం జరిగిందనిమాజీ మంత్రి మల్లారెడ్డి అన్నారు సోమవారం గృహంలో డిపి మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ లో లక్ష సబ్స్క్రైబర్స్ అయిన సందర్భంగా యూట్యూబ్ నుండి వచ్చిన సిల్వర్ బటన్ లోగోను మాజీ మంత్రి మల్లారెడ్డి ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్య దేవరకొండ డిపి మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ లోని పాటలు అందర్నీ ఎంతగానో వినూత్నంగా, అలరిస్తున్నాయని తెలిపారు. డిపి మ్యూజిక్ ఛానల్ ను సపోర్ట్ చేసి ఆశీర్వదించాలని కోరారు.. అనంతరం ఆర్య దేవరకొండ శాలువాతో సన్మానించి మాట్లాడుతూ.. వచ్చే నెలలో మల్లారెడ్డి పై కొన్ని జీవిత సన్నివేశాలను పిలగా మల్లారెడ్డి అనే టైటిల్ తో పల్లె పాటగా చిత్రీకరిస్తున్నామని తెలియజేశారు. ఈ పాటకు ఆర్య దేవరకొండ హీరోగా, డైరెక్టర్ గా, ముసిని యశ్వంత్ లక్ష్మణ ఎడిటర్ గా జీవిత చరిత్రను పాట రూపంలో తెలియజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ పాట చిత్రీకరణ దేవరకొండ పరిసర ప్రాంతాలలో మార్చిలో ప్రారంభం కానుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపి మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ అధినేత ఆర్య దేవరకొండ, మర్రి చెట్టు తండా మాజీ సర్పంచ్ నేనావత్ శీను నాయక్ , పెంటోజి, యశ్వంత్ లక్ష్మణ, తదితరులు పాల్గొన్నారు..



# ఆక్రమణకు గురైన నా భూమిని నాకు ఇప్పించండి

- మమత అనే మహిళ ఉన్న భూమిని అమ్ముకోని నా భూమిని ఆక్రమిస్తోంది
- అధికారులు చొరవ చూపి నాకు న్యాయం చేయండి
- బాధితుడు మాద వెంకన్న వేడుకోలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సోమవారం జిల్లా కేంద్రంలోని మానస నగర్ లో గల సర్వే నంబరు 798 లో తన తండ్రి మాద సాయిలు 1985లో పొడిశెట్టి పాపయ్య దగ్గరి నుండి కొనుగోలు చేసిన స్థలంలో 485 గజాల స్థలంలో తాము నిర్మాణం చేయకుండా ఖాళీగా ఉంచామని మాద వెంకన్న తెలిపారు. కాగా నా స్థలం పక్కన కొండా మమత అనే మహిళకు చెందిన స్థలం ఉందని అయితే కొంతకాలంగా వారు ప్రహరి గోడ నిర్మాణం చేయడానికి తమ స్థలంలో రెండు గజాలు ఆక్రమించి నిర్మాణం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దాన్ని మేము అడ్డుకొని పెద్ద మనుషులకు చెప్పినామనీ,వారు కూడా అక్కడికి వచ్చి ఎంత చెప్పినా వినడం లేదని అన్నారు. తమ స్థలంలో గోడ నిర్మాణానికి కొండ మమత పునాదులు తవ్వడంతో తనతో పాటు తన కుటుంబ సభ్యులు అడ్డుకోగా తమపై దాడికి ప్రయత్నించారని, అందుకు తాము వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.పెద్ద మనుషులు గతంలోనే ఇద్దరికీ స్థలం పంచినప్పటికీ,కావాలని తమ స్థలంలో రెండు అడుగులు ఆక్రమించి నిర్మాణం చేస్తున్నారని ఆయన చెప్పారు. గతంలో ఎన్ని సార్లు మాట్లాడటానికి రమ్మని



చెప్పినా కొండ మమత రాలేదని, ఈ రోజు వచ్చి తమ స్థలంలో గోడ నిర్మాణం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా అక్కడ కేవలం 605 గజాల స్థలం ఉండగా వారు 638 గజాల స్థలాన్ని అమ్మి, అదనంగా 33 గజాల స్థలాన్ని అక్రమంగా ఇతరులకు కట్టబెట్టారని వివరించారు.ఈ విషయాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు గమనించి నా భూమికి రక్షణ కల్పించాలని, ఆక్రమణకు గురైన నా స్థలాన్ని నాకు ఇప్పించి నాకు న్యాయం చేయాలని మాద వెంకన్న,మాద నాగమణి,శివ కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# రాజేష్ కుటుంబానికి ప్రభుత్వం అండ

- ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం అందజేసిన జిల్లాకలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్....

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 23**

మునగాల:కర్ల రాజేష్ కుటుంబానికి ప్రభుత్వం తరపున పూర్తి స్థాయిలో చేయూత అందిస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ హామీ ఇచ్చారు. రాజేష్ తల్లి లలితమ్మను కలెక్టర్ కోదాడలోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగానికి సంబంధించిన నియామక పత్రం కూడా సిద్ధమైందని, మరో రెండు మూడు రోజుల్లోనే లలితమ్మకు నియామక పత్రాన్ని కూడా అందజేయనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం నుంచి అన్ని రకాల బెనిఫిట్స్ ను ఆ కుటుంబానికి వర్తింపజేసి, అన్ని విధాలా అండగా ఉంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఆర్డీఓ సూర్యనారాయణ, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి, తహసిల్దార్ వాజీద్ అలీ,యాతాకుల రాజన్న మాదిగ,ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా కన్వీనర్, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, ఎమ్మెస్పీ రాష్ట్రనాయకులు యలమర్తి రాము మాదిగ, ములకలపల్లి రవి మాదిగ, పిడమర్తి చిన్న వెంకట్రావు, లంజపల్లి శ్రీను,ఆకారపు కొండలు, కొండపల్లి సూర్యప్రకాష్, బొడ్డు కుటుంబరావు, సిరిపంగి లింగస్వామి,ఎమ్మార్పీఎస్ పట్టణ నాయకులు కర్ల శివ, కర్ల కమల్, తదితరులు పాల్గొన్నారు.





# మున్సిపల్ విజయంలో యూత్ కాంగ్రెస్ పాత్ర కీలకం

- ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు అత్యధిక సంఖ్యలో విజయం సాధించడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్రపోషించిందని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ జిల్లా స్థాయి విస్తృత సమావేశం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముఖ్యఅతిథులుగా హాజరై యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్, జిల్లా ఇన్ చార్జీలు వేలిమినేటి సురేష్, రమ్యకృష్ణలతో కలిసి మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికల్లో పని విధంగానే రానున్న రోజుల్లో జరిగే ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు పని చేయాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ నాయకులకు అండగా ఉంటూ ఎన్ని విధాలుగా సహాయా సహకారాలు అందిస్తామని చెప్పారు. జిల్లా యూత్ కాంగ్రెస్ బలోపేతంపై చర్చించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట మున్సిపల్



చైర్ పర్సన్ మొరిశెట్టి నివేధితలక్షాదిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జవహర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రావ్యారెడ్డి, సోషల్ మీడియా ఇన్ చార్జీ నవీన్ చారి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కుమార్, విజయ భాస్కర్, నియోజకవర్గాల అధ్యక్షులు కోరుకొప్పుల నరేష్, అబ్దుల్ అజీం, జావిద్ బేగ్, కుక్కడపు మహేష్, వినయ్, పవన్, సుధీర్, వివిధ మండాల అధ్యక్షులు అశోక్, అనీల్, సాయి, ఎల్లేష్, గణేష్, సందీప్ రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాభూమి పైకి వచ్చి మాపై దౌర్జన్యం చేస్తున్నారు

- కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఉన్న లెక్కచేయకుండా మాపై దాడి
- అధికారులు చర్యలు తీసుకొని నాకు రక్షణ కల్పించాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

నా తండ్రి ద్వారా సంక్రమించిన భూమికి బేస్మెంట్ కడుతున్న క్రమంలో పక్క భూమికి చెందిన మాధ వెంకన్న అనే వ్యక్తి మా భూమి పైకి వచ్చి మాపై దౌర్జన్యం చేస్తూ దాడికి పాల్పడ్డాడని ఈ విషయమై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశామని అధికారులు స్పందించి తనకు రక్షణ కల్పించాలని బాధితురాలు కొండ మమత అన్నారు. సోమవారం మానసా నగర్ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు వెంట ఉన్న తన భూమి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సర్వేనెంబర్ 798 లో తన తండ్రి రాపర్తి చెన్నయ్యకు ఉన్న 605 గజాల భూమిని పసుపు కుంకుమ కింద ఇవ్వగా అందులో 485 గజాలు రిజిస్ట్రేషన్ అయిందనీ అన్నారు. అట్టి భూమిలో తాము హద్దులు ఏర్పాటు చేసుకునేందుకు బేస్మెంట్ కడుతుండగా పక్క భూమికి చెందిన మాధా వెంకన్న కుటుంబం మా భూమి పైకి వచ్చి వారి భూమి నా భూమిలో కలిసిందంటూ నాపై దౌర్జన్యం చేస్తూ దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమే తాను కోర్టు నుంచి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చానని దాన్ని లెక్కచేయకుండా తమ భూమిపైకి వచ్చి తమపై దాడి చేస్తున్నారని అన్నారు. ఈ విషయమై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మాద వెంకన్న కుటుంబం నుంచి నాకు ప్రాణహాని ఉందని పోలీసులు, అధికారులు స్పందించి తగిన



విచారణ చేసి తనకు రక్షణ కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో చెరుకుపల్లి జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో ఎగ్జామ్ కిడ్స్ అందజేత

- లయన్ అలుగువెల్లి మాధవరెడ్డి ఆర్థిక సహాయంతో

**డిండి దేవరకొండ నీలగిరి వార్త**

విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తూ పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధం చేయాలని అందుకోసం పరీక్ష కిట్లను అందించడం జరుగుతుందని దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణరెడ్డి అన్నారు. లయన్ అలుగువెల్లి మాధవరెడ్డి ఆర్థిక సహాయంతో సోమవారం డిండి మండలంలోని చెరుకుపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్లో 31 మంది విద్యార్థులకు పరీక్ష కిట్లను అందించారు. అనంతరం ఎన్విరల్మెంట్ , చైల్డ్ హుడ్ క్యాన్సర్, ఎగ్జామ్ ఫోబియా లపై మోటివేషన్ క్లాసులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్ సి లయన్ వనం శ్రీనివాసులు ,లయన్ అలుగువెల్లి మాధవరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఐ. గోప్య నాయక్, ఇన్చార్జి ఉపాధ్యాయులు లింగయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు టి .వేణు , ఎస్ .సుజాత , ఏ. లక్ష్మి, ఎం. శ్రీనివాస్,వి. శ్రీనివాస్, నాగేశ్వరరావు, శోభన్ బాబు, సర్దార్ ,పుష్పలత, వాసవి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారితో ముచ్చటించినజిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 23**

మునగాల:అధికారిక పర్యటనలో భాగంగా సోమవారం కోదాడకు వచ్చిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సామాన్య ప్రజలతో కలిసిపోయారు. రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం తిరిగి వెళ్తుండగా, దారిలో తల్లి ఒడిలో ఉన్న చిన్నారిని చూసి చిరునవ్వుతో పలకరించారు. పాప పేరు అడిగి తెలుసుకున్న కలెక్టర్, ఆమెను అంగన్వాడీకి పంపిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. కలెక్టర్ స్వయంగా ఆగి తమను పలకరించడంతో ఆ తల్లి ఆనందానికి అవధులు లేవు. అధికారులంటే కేవలం ఆదేశాలు ఇచ్చేవారే కాదు, ప్రజల బాగోగులు చూసేవారని ఆయన మరోసారి నిరూపించారు.





## రోడ్డు సమస్యకు పరిష్కార మార్గం చూపిన కౌన్సిలర్

- కంప చెట్లను తొలగింపు
- హర్షం వ్యక్తం చేస్తున్న బంజారా కాలనీ వార్డు ప్రజలు
- దశలవారీగా వార్డు సమస్యలు పరిష్కరిస్తా
- ఐదో వార్డ్ కౌన్సిలర్ నేనావత్ శ్రీకన్య సేవ్య నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని 5వ వార్డులో గల బంజారా కాలనీలో గత కొంతకాలంగా రోడ్డుకు కంపచెట్లు పెరిగి పాదాచారులు సైతం నడవలేని పరిస్థితి ఏర్పడింది సమస్యను ఎన్నికల సమయంలో ప్రజలు కౌన్సిలర్ కు విన్నవించారు. సోమవారం ఐదో వార్డ్ కౌన్సిలర్ నేనావత్ శ్రీకన్య సేవ్య నాయక్ బంజారా కాలనీలో రోడ్డు వెంట ఉన్న కంప చెట్లను జెసిబి ద్వారా తొలగించి శుభ్రపరచారు. వార్డు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కౌన్సిలర్ ను బంజారా కాలనీ ప్రజలు అభినందనలు తెలియజేశారు.





## మహిళా సమైఖ్య భవనానికి శంకుస్థాపన

**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, ఫిబ్రవరి 23:**

చండూరు మండలంలోని కస్తాల గ్రామ పంచాయితీ పరిధిలోని 8 వ వార్డులో మహిళా సంఘం భవనానికి సోమవారం గ్రామ సర్పంచ్ లేదన్న సత్యనారాయణ గ్రామ పాలకవర్గ సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సమాఖ్య భవనం నిర్ణయాధికార కేంద్రాలుగా ఎదగాలని, మహిళలకు గౌరవం, భద్రత, ఆత్మవిశ్వాసం పెరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కట్ట స్వర్ణ నరసింహ, సిపిఐ సీనియర్ నాయకులు కట్ట యాదగిరి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యుడు గంట రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కల్మికొండ మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల సాగర్ రెడ్డి, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి జోగు రమేష్ , వార్డు మెంబర్లు కట్ట సైదులు, దోనాల శ్రీనివాసరెడ్డి, మెరుగు అంజయ్య, గురుజాల రమ్య స్వామి, బండి శోభా శేఖర్, ఆమలూరి అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట బిక్షం, గంటెకంపు అశోక్, దాసరి వెంకన్న గ్రామ ఇంచార్జ్ కార్యదర్శి అశోక్ రెడ్డి, మహిళా సంఘం సభ్యులు లీడర్లు పాల్గొన్నారు.



## మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### - గ్రామసర్పంచ్ సుంకర పిచ్చయ్య

- సంఘబంధం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ సుంకర పిచ్చయ్య- సంఘబంధంభవననిర్మాణానికి స్థలదాత గన్న పుష్పమ్మ,ను అభినందించిన సర్పంచ్ సుంకర పిచ్చయ్య

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 23:**

మునగాల:తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కృషి చేస్తోందని సర్పంచ్ సుంకర పిచ్చయ్య అన్నారు శనివారం మండలపరిధిలోనివిజయరాఘవపురంగ్రామంలో కాంగ్రెస్ పార్టీనాయకులు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బచ్చు అశోక్ తో కలిసి మహత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా పదిలక్షల రూపాయలు మంజూరైన సంఘ బంధం భవననిర్మాణానికి, స్థలం దాత గన్నా పుష్పమ్మ, ఇచ్చినస్థలంలో మార్కింగ్ చేసి,శంకుస్థాపన నిర్వహించి మాట్లాడారు,మహిళలు స్వతహాగాఎదగడంకోసం పొదుపు సంఘాల ఏర్పాటుచేసిన ప్రభుత్వం వారికుటుంబ పోషణను వారే నిర్వహించు కునేలా చేయూతనందిస్తుండగా అదేవిదంగా మహిళలకు సంఘబంధాల,నిర్వహణకు భవనాలు ఏర్పాటుచేయడం హర్షించదగిన విషయంఅన్నారు, ఈ భవనాల్లో ప్రతి నెల మహిళలు పొదుపు సంఘాలసమావేశాలు నిర్వహించుకోవడానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు ఇప్పటికే ప్రభుత్వం మహిళలకు అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అందులో భాగంగా ఈ భవనాల నిర్మాణం కూడా చేపడుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కత్తి వెంకటేశ్వర్లు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బచ్చు అశోక్,సోమపంగు బుచ్చి రాములు, పంచాయతీరాజ్ ఏఈ వసంత, గ్రామపంచాయతీ కార్యదర్శి పి.ఉపేందర్, వార్డ్ సోమపంగుశారద, ఫీల్డ్ అసిస్టెంట్ రెమిడాల లింగయ్య, వివోఏ,లు విజయకుమారి, రెమిడాల జయశ్రీ, బెల్లంకొండ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిపి వర్కర్స్ సి ఐ టి యు అనుబంధ యూనియన్ కమిటీ ఎన్నిక

**నీలగిరి వార్త గరిడేపల్లి**

గరిడేపల్లి మండల జిపి వర్కర్స్ సిఐటియి అనుబంధ యూనియన్ కమిటీ ఎన్నిక





అప్పన్నపేట గ్రామంలో జిపి వర్కర్ యూనియన్ మండల మహాసభ రావుల వెంకన్న అధ్యక్షతన జరిగినది నూతన కమిటీ అధ్యక్షులుగా కొండా సైదులు ప్రధాన కార్యదర్శిగా అమరవరపు శ్రావణ్ కుమార్ ను ఎన్నుకున్నట్లు సిఐటియు జిల్లా నాయకులు యాకూబ్ తెలిపారు మొత్తం ఎనిమిది మందితో కమిటీని ఎన్నుకోవడం జరిగినది తెలిపారు.

## బ్యాంకు ఖాతాదారుని కుటుంబానికి ప్రమాద బీమా చెక్కును అందజేసిన మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు

**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, ఫిబ్రవరి 23:**

చండూరు మున్సిపాలిటీలో ని పోచంపల్లి బ్యాంకులో ఖాతా కలిగిన మెగావత్ భాస్కర్ గత సంవత్సరం 2025లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ప్రమాద బీమా గా మంజూరైన లక్ష రూపాయల చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు సోమవారం మృత్తిని భార్య మెగావత్ శాంతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## "ముకుందాపురం ఇందిరాఅనాధ వృద్ధాశ్రమంలో మొక్క గణేష్ జన్మదిన సందర్భంగా

అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన తల్లిదండ్రులు మొక్క నాగార్జున, లక్ష్మి ,

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి23**



మునగాల:మండలపరిధి లోని నడిగూడెం మండలం సిరిపురం గ్రామానికి చెందిన మొక్క నాగార్జున లక్ష్మి దంపతులు వారి కుమారుడు మొక్క గణేష్ జన్మదినం సందర్భంగా ముకుందాపురం గ్రామసమీపంలో ఉన్న,ఇందిరాఅనాధ వృద్ధాశ్రమంలో వారికుటుంబసభ్యులతో కలిసి అన్నదానకార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈకార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ,మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ కుటుంబాలలో జరుపుకునే పుట్టినరోజు వేడుకలు,పెళ్లిరోజు వేడుకలు, సందర్భంగా వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తే బాగుంటుందని, ప్రతి ఒక్కరు కూడా ఇలాగే స్పందించి మీ మీ కుటుంబాలలో జరిగే వేడుకలలో భాగంగా అనాధ వృద్ధాశ్రమా లకు,చేయూత నివ్వాలనివారు కోరారు, ఈకార్యక్రమంలో మొక్క కోటయ్య లక్ష్మమ్మ,గండు సైదులు, రేణుక శ్రీనివాస్, హైమా అఖిల, గండు ధర్మయ్య రేణుక, శ్రీహరి, రమ్య,తదితరులు పాల్గొన్నారు.

## "ఇందిరాఅనాధ వృద్ధాశ్రమంలో తంగెళ్ల ప్రజ్వల్ జన్మదిన సందర్భంగా పండ్లు,పాలు, పంపిణీ చేసిన తంగెళ్ల నరేష్ శ్రావణి దంపతులు

**మునగాల:ప్రతినిధి నీలగిరివార్త:ఫిబ్రవరి23**

మునగాల:మండలపరిధిలోని తాడ్వాయి గ్రామానికి చెందిన తంగేళ్ల నరేష్ శ్రావణి,దంపతుల కుమారుడు తంగెళ్ల ప్రజ్వల్ పుట్టినరోజు సందర్భంగా ముకుందాపురం గ్రామసమీపంలోఉన్న,ఇందిరాఅనాధ వృద్ధాశ్రమంలో వారికుటుంబసభ్యులతో కలిసి పండ్లు పాలు, చాక్లెట్స్, అందజేయడం జరిగింది,ఈకార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ,మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కుటుంబాలలో జరుపుకునే పుట్టినరోజు వేడుకలు,పెళ్లిరోజు వేడుకలు, సందర్భంగా వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తే బాగుంటుందని, ప్రతి ఒక్కరు కూడా ఇలాగే స్పందించి మీ మీ కుటుంబాలలో జరిగే వేడుకలలో భాగంగా అనాధ వృద్ధాశ్రమాలకు, చేయూతనివ్వాలని వారు కోరారు,ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.





# ఫోటో రైట్ అప్ 23 ఎన్ కే పి 1 రెడ్ బుక్ డే సమావేశంలో మాట్లాడుతున్న కె.వి.రామిరెడ్డి

- అమెరికన్ సామ్రాజవదాన్ని తిప్పి కొట్టాలి సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామరెడ్డి పిలుపు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ప్రపంచవ్యాప్తంగా స్వేచ్ఛాయుత సమాజ మనుగడుకు తీవ్ర అవరోధంగా మారిన అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని తిప్పి కొట్టాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్త సామ్రాజ్యవాద శక్తుల ఆగడాలు ఆధిపత్యం దురాఘాతలపై చర్చ గోష్టి జరిగింది. ఈ సందర్భంగా పార్టీ మండల కమిటీ సభ్యుడు పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థ సామ్రాజ్యవాద శక్తుల వికృత రూపం ఎలా ఉంటుందో అమెరికాలో అధ్యక్షుడు ట్రంపు నాయకత్వంలో జరుగుతున్న దాడులు, ఆక్రమణలు, బుజువు చేస్తున్నాయని విమర్శించారు. ఇజ్రాయిల్ ను ప్రోత్సహించి పాలిస్తీనాపై చేస్తున్న దాడులకు అక్కడి సామాన్య ప్రజానీకం తల్లడిల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెనుజులా దేశ అధ్యక్షుడు నికోలస్ మధురోను ముందస్తు సమాచారం లేకుండా ప్రజాస్వామ్య విరుద్ధంగా అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం దుర్మార్గపు చర్య అన్నారు. ఆ దేశ చమరు సంపదలపై కన్నేసిన డోనాల్డ్ ట్రంప్ ఒక దేశ అధ్యక్షుడినే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా అక్రమంగా నిర్బంధించడం ట్రంపు అహంకార ధోరణికి అద్దం పడుతుందన్నారు. గతంలో ఇరాక్ పైన దాడి చేసిందని అమెరికన్ సామ్రాజ్యవాదం వెనకబడ్డ బలహీన దేశాలపై కయ్యానికి కాలు దూవుతూ భయభ్రాంతులకు గురిచేస్తుందని మండి పడ్డారు. ప్రపంచవ్యాప్తంగా బలహీన దేశాలపై తన ఆధిపత్యాన్ని చలాయిం చేందుకు అక్రమ దాడులు చేస్తూ నిత్యం బెదిరింపులకు పాల్పడు తుంద న్నారు. మన దేశంపై కూడా ఇటీవల అధిక సుంకాల పేరుతో హెచ్చరికలు జారీ చేసిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారత్ ను అన్ని విధాలుగా అగ్రగామిగా నిలుపుతున్నామని




నిత్యం గొప్పలు చెప్పే మన దేశ ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు ట్రంపు చేస్తున్న ఆగడాలపై నోరు మెదపకపోవడం ఆయన అసమర్థ విధానాలకు అద్దం పడుతుందన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి తలోగ్గి దేశ ప్రయోజనాలను ప్రతిష్టను తాకట్టు పెట్టారని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా అమెరికా చేస్తున్న ఆగడాలు, నియంతృత్వానికి భారత్ పై ట్రంపు పెడుతున్న ఆంక్షలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, సమస్త ప్రజానీకం చైతన్యవంతమై సామ్రాజ్యవాద దురాఘాతాలను ఎండగట్టేందుకు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం చర్చ గోస్టి లో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, రచ్చ నరసింహారావు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు భూక్య కృష్ణ, డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు, కట్టేకోల వెంకన్న, దేగల వెంకటేశ్వరరావు, దండా సూర్యనారాయణ, సిరికొండ నాగేశ్వరరావు, పోతనబోయిన పెరుమాళ్ళు, దండా సైదారావు, గడిపూడి వెంకటేశ్వర్లు, (స్వామి) సామల మల్లికార్జున్, దేగల హరి ప్రసాద్ గాదె వెంకటేశ్వరరావు, గరికపాటి మధు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ నాయకులను అక్రమ అరెస్టును ఖండించండి

- బిజెపి పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పై కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడిని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ రాష్ట్ర అధ్యక్షులు నారపు రాజు రామచంద్ర రావు,దీజీూా నేత ఏలేటి మహేశ్వ రెడ్డి ల అక్రమ అరెస్టులను ఖండిస్తూ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు నున్నా రవికుమార్ పాల్గొన్నారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం మంట కలిసిందని . కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ గుండాల దాడి చాలా దుర్మార్గం అని అదేవిధంగా బాన్సువాడలో జరిగినటువంటి సంఘటన ఈ రాష్ట్రంలో హిందువులకు భద్రత లేకుండా పోయిందని కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు వత్తాసు పలుకుతూ హిందువులపై దాడిని ప్రేరేపిస్తున్న విధంగా ఉందని, అదేవిధంగా ఆర్మూర్లో జరిగినటువంటి సంఘటన కూడా దీనికి నిదర్శనం అని కాంగ్రెస్ పార్టీ అంటే ముస్లిం పార్టీ ముస్లింస్ అంటే కాంగ్రెస్ పార్టీ అని సాక్షాత్తు ముఖ్యమంత్రి చెప్పటం నా పేరు రేవంత్ ఉద్దీన్ అని చెప్పుకోవడం ఈ రాష్ట్రంలో ముస్లింలతోటి హిందువులపై దాడులు చేపించడానికి హిందువులను బలహీనపరచడానికి ప్రేరేపిస్తున్నారని, భారతీయ జనతా పార్టీ ఎదుగుదలను చూసి తట్టుకోలేక ఇటువంటి సంఘటనలకు ప్రేరేపిస్తున్నారని దీన్ని భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని కేంద్ర ప్రభుత్వం దీన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తుందని భారతీయ జనతా పార్టీ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి మరియు బండి సంజయ్ కుమార్ లు



జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి తెలంగాణలో జరుగుతున్నటువంటి ఈ దుర్మార్గాలను కేంద్ర పార్టీ దృష్టికి తీసుకు వెళ్తున్నారని రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులకు కార్యకర్తల పై ఎటువంటి దాడులు జరిగిన చూస్తూ ఊరుకోదని రాష్ట్రంలో రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమేనని అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోటి హనుమంతరావు మండల ప్రధాన కార్యదర్శి మల్ల బోయిన గోవిందరావు, కందరబోయిన గోపి, కొండా హర్ష వర్ధన్, జల్లా సురేష్, గురజాల వీరబాబు , రాపల్లి కొండల్, కాలింగ్ వెంకటేశ్వర్లు, స్వామి దాస్, హల్లు కృష్ణారావు మరికొంతమంది భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శుభ్రతయే దైవం అని నమ్మిన వారు సంత్ గాడ్గే బాబా : పాగర్తి సుధాకర్

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో బిజెపి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో సంత్ గాడ్గే బాబా జన్మదిన శుభాకాంక్షలు మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించినారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ మహారాష్ట్రకు చెందిన ప్రముఖ సంఘ సంస్కర్త, సన్యాసి. అమరావతి జిల్లాలోని శేన్‌గావ్‌లో జన్మించిన సంత్ గాడ్గే బాబా అసలు పేరు దేబుజీ. సమాజంలో మూఢనమ్మకాలు, అంటరానితనం, అపరిశుభ్రతపై పోరాడుతూ, ప్రజలకు సేవ చేయడమే దేవుని పూజ అని బోధించిన నిస్వార్థ జీవి అని అన్నారు

ఆయన నిరాడంబర జీవితాన్ని గడిపారనీ ఎప్పుడూ చేతిలో చిప్ప, తల మీద చిరిగిన గుడ్డతో కనిపించేవారనీ ఆయన జీవిత చరిత్ర చెపుతుందని అన్నారు కుల వివక్షకు, మూఢనమ్మకాలకు, జంతు బలులకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు. "శుభ్రతయే దైవం" అని నమ్మి, గ్రామాల్లో వీధులను స్వయంగా ఊడ్చేవారనీ , పేదల కోసం ఆశ్రమాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, సదావర్తనాలు ఏర్పాటు చేశారు. అమరావతిలో శ్రీ శివాజీ విద్యాప్రసారక్ సంస్థకు ఆయన విశేష కృషి చేశారని అన్నారు మానవ సేవయే మాధవ సేవ అని నమ్మిన గాడ్గే బాబా, చదువు, పరిశుభ్రత, మరియు కష్టపడి పనిచేయడం అనే మూడు సూత్రాలను ప్రజలకు నూరిపోశారు. మహారాష్ట్ర ప్రభుత్వం



ఆయన గౌరవార్థం అమరావతి విశ్వవిద్యాలయానికి 'సంతోష్ గాడ్గే బాబా అమరావతి విశ్వవిద్యాలయం' అని పేరు పెట్టిందని అన్నరు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కారదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, పుట్టా సత్యనారాయణ మూడు రమేష్, గురజాల వీరబాబు, గేల్లా నాగసాయి తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన మన్నేపల్లి కుటుంబ సభ్యులు

- ఖమ్మం నేత్రనిధికి నేత్రాలు దానం

**ఖమ్మం (గార్ల), నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 23:**

గార్ల మండలం కొత్త పోచారం గ్రామానికి చెందిన మన్నేపల్లి పూర్ణ చందర్ రావు ఇటీవల మృతి చెందడంతో ఖమ్మం నేత్రనిదికి నేత్రాలు దానం చేసి మన్నేపల్లి కుటుంబ సభ్యులు మానవత్వం చాటుకున్నారు. సోమవారం జరిగిన పూర్ణచందర్ రావు దశదిన కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులకు నేత్రదాన ప్రశంసా పత్రం మరియు జ్ఞాపికను, ఖమ్మం నేత్రనిధి బాధ్యులు పగడాల నాగేశ్వరావు, ఐ డొనేషన్ కౌన్సిలర్ పోరండ్ల హరి ప్రసాద్ గార్ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నవ తెలంగాణ పత్రిక ఖమ్మం మాజీ జనరల్ మేనేజర్ మన్నేపల్లి సుబ్బారావు మాట్లాడుతూ నేత్రదాన ప్రాముఖ్యతను వివరిస్తూ మరియు నేత్రదానం పట్ల అవగాహన కల్పించడం జరిగింది. అందరూ సమాజం మీద అవగాహనతో నేత్రాలు, అవయవాలు, బాడీ వంటివి వైద్య కళాశాలకు డొనేషన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ఆఫీసు ఇంచార్జి ఆర్.ప్రకాష్, స్వేచ్ఛ టీవీ రిపోర్టర్ చింతా కొండలు, మన్నేపల్లి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం అనుబంధ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బి.ఏ, బి.కాం, బి.ఎస్సి మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షల ఫలితాలను సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె వివరాలు వెల్లడిస్తూ, మొత్తం 1,550 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారని తెలిపారు. అందులో 1,445 మంది పరీక్షలకు హాజరయ్యారని చెప్పారు. వీరిలో 482 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలియజేశారు. మొత్తం ఉత్తీర్ణత శాతం 33.35%గా నమోదైనట్లు స్పష్టం చేశారు. ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించని విద్యార్థులు పునర్మూల్యాంకనం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. మార్చి 9వ తేదీ వరకు 275 ఫీజు చెల్లించి సంబంధిత విభాగంలో దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ ఫలితాలను కళాశాల నోటీసు బోర్డుతో పాటు అధికారిక వెబ్‌సైట్‌లో కూడా పరిశీలించుకోవచ్చని తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందిస్తూ, రాబోయే సెమిస్టర్‌లో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రిన్సిపాల్ రెహమాన్ పరీక్షలు విభాగం అధికారి సుధీర్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



# మొదటిసారిగా ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన బీ.ఆర్.ఎస్.గ్రామశాఖ అధ్యక్షులు

- బెల్లంకొండ ఉపేందర్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 23**

మునగాల:మండలపరిధిలోనిజగన్నాధపురం గ్రామంలో మొదటిసారిగా ఇఫ్తార్ విందు,బీఆర్ఎస్ గ్రామశాఖ బెల్లంకొండ ఉపేందర్..ముస్లిం బాయిలు ఉపవాసాలు ఉన్నందున ఇఫ్తార్ విందులో అందరు పాల్గొని విజయవంతం చేశారు, ఈవిజయవంతానికి ముస్లిం అన్నదమ్ములకు అక్క చెల్లెళ్లకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.బీఆర్ఎస్ గ్రామశాఖ బెల్లంకొండ ఉపేందర్, ను మసీద్ కమిటీ ఘనంగా సన్మానించారు. ఉపసర్పంచ్,మల్లికార్జున్.వార్డునెంబర్ షేక్ మీరావాలి దైద సైదులు,కమిటీసభ్యులు.ఎస్ కే లతీఫ్ ఖాసిం జాన్ సైదా.ఎస్కే రంజాన్ ఎస్.కె నాగుల్ మీరా,పర్వీద్,లతీఫ్,అక్బర్,ఎస్కే మీరాసాబ్,లాలు, భాష, ఎస్ కే జానీ, హుస్సేన్,తదితరులు కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి క్యాంప్ ఇన్చార్జి దయాకర్ రెడ్డి మొత్తం 44 చెక్కులు 44 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు...కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు...మొత్తం 44 లక్షల 5000 రూపాయలు పంపిణీ చేశారు... ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు సర్పంచ్ కట్టికూల నాగార్జున సర్పంచులు పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో నల్లని మల్లికార్జున నెల్లూరి భద్రయ్య పసుపు లేటి ఉపేందర్,కొడాలి గోవిందరావు ఎమ్మార్వో వెంకటేశ్వర్లు ఆర్ ఐ రవి మధు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు ఎస్ఐ సంతోష్

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ఎస్ఐ సంతోష్ నేతృత్వంలో వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం చట్టరీత్యా నేరమని పోలీసులు హెచ్చరించారు. నిబంధనలు పాటించని వారిపై భారీ జరిమానాలు విధిస్తామన్నారు. యువత ప్రాణాలను పణంగా పెట్టకుండా ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.




# సహజమైన ఆహారం ఆరోగ్యానికి రక్షణ

- ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సహజ పోషకాలతో కూడిన సమతుల్య ఆహారం ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తుందని కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి తెలిపారు. నిత్యం తీసుకునే ఆహారంలో సహజ పద్ధతిలో పండించిన ఉత్పత్తులు భాగం కావాలని సూచించారు. రసాయనాల అధిక వినియోగం ఆరోగ్య సమస్యలకు దారితీస్తోందని ఆయన పేర్కొన్నారు. అనంతరం కేయూ ఈసీ మెంబర్ అనిత రెడ్డి, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు అలవరుచుకోవాలని, సహజ వ్యవసాయ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో యువత కీలక పాత్ర పోషించాలని ఆమె తెలిపారు.సోమవారం ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన సహజ ఆహార ఉత్పత్తుల కేంద్రాన్ని ఉపకులపతి ప్రారంభించారు. ఈ కేంద్రంలో సహజ ఉత్పత్తులు 3 రోజులపాటు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భయ్యా సారయ్య, మిల్లెట్స్ ప్రమోటర్ నిమ్మల శ్రీనివాస్ పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# గ్రామాభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా సహకరించాలి

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లిమండలం లో గ్రామాభివృద్ధి కి రాజకీయాలకు అతీతంగా సహకరించాలని బైరవునిపల్లి సర్పంచ్ గుండపనేని లక్ష్మణరావు కోరారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పంచాయతీ ని ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దేందుకు కార్యచరణ ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. పరిసరాల ను ప్రతీ ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో తోడ్పాడు ను అందించేందుకు ప్రతీ ఒక్కరూ పన్నులు చెల్లించాలని కోరారు. ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ ఆలేటి మహేష్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు కదారు వెంకటేశ్వరరావు, పోలంపల్లి పిచ్చయ్య, మరికంటి రమేష్, గండు సైదులు, యం.రత్నం, 'అంగన్వాడీ టీచర్లు, ఏఎన్నియం లు. ఆశా కార్యకర్తలు తదితరులు పాలుగోన్నారు.




# రాష్ట్రీయ హిందూ పరిషత్ జాతీయ అధ్యక్షుడి కుమార్తె భవజ్ఞ, కుమారుడు మితిలేష్

- నూతన వస్త్రా అలంకరణ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన.
- శ్రీ గోవిందరాజుల స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వరియోగుల శ్రీనివాస్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఆదివారం ఉదయం 12.15 నిమిషములకు వరంగల్ నగరంలోని శంభుని పెట్ ధూపకుంట రోడ్డు నందీశ్వర కళ్యాణ వేదిక ఫంక్షన్ హాల్ యందు రాష్ట్రీయ హిందూ పరిషత్ జాతీయ అధ్యక్షులు మండల భూపాల్ ఏకైక కుమార్తె చిరంజీవి భవజ్ఞ నూతన ఫల పుష్ప అలంకరణ మహోత్సవం ఏకైక కుమారుడు చిరంజీవి మితిలేష్ ల నూతన పట్టు వస్త్ర ధోవతి అలంకరణ మహోత్సవమునకు శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాస స్వామి గోవిందరాజుల గుట్ట వాస్తవ్యులు, చెన్నూరి నటరాజ్ అదేవిధంగా మట్టేవాడ వాస్తవ్యులు హరిదాస్యం సురేష్ ముఖ్య అతిథులుగా విచ్చేసి చిరంజీవి భవజ్ఞను చిరంజీవి మితిలేష్ లకు మన గోవిందరాజస్వామి అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు ఉన్నత చదువులు ప్రసాదించాలని భావి జీవితంలో వీరు అన్ని రంగాలలో అత్యుత్తముగా రాణించాలని మనస్ఫూర్తిగా వారికి ఆశీర్వాదము అందించడం జరిగినది తరువాత రాష్ట్రీయ హిందూ పరిషత్ జాతీయ అధ్యక్షులు మండల భూపాల్ ని వారి సహధర్మచారిని సౌభాగ్యవతి శ్రీ భార్గవి గని అభినందించడం జరిగినది.



# గురువులకు పాదపూజతో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



ఆర్యవైశ్య ఉన్నత పాఠశాల 1996-97 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా జరిగింది. ఈ సమ్మేళనాన్ని పూర్వ విద్యార్థులు వినూత్నంగా నిర్వహించడం గమనార్హం. ఈ కార్యక్రమంలో గురువులకు పాద పూజ చేసి వారి గురుభక్తిని విద్యార్థులు చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వి.ఎల్. నరసింహచార్యులు మాట్లాడుతూ, 30 సంవత్సరాల క్రితం పదో తరగతి చదివిన విద్యార్థులు పాఠశాలను, ఉపాధ్యాయులను గుర్తించుకొని అందరూ కలిసి వచ్చి గురుభక్తిని చాటుకున్నారు. అంతేకాకుండా గురువులకు పాద పూజ చేసి మేము ఎప్పటికీ మర్చిపోని జ్ఞాపకాన్ని ఆనందాన్ని ఉపాధ్యాయులందరికీ అందించారు. ఈ పూర్వ విద్యార్థులు అందరూ వివిధ రంగాలలో స్థిరపడినా అందరూ వీలు చూసుకుని వచ్చి ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించటం మా అందరికీ ఎంతో సంతోషాన్ని ఇచ్చింది అన్నారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్ , రామ్మోహన్, రామలింగం, విమలాదేవి, పూర్ణిమ, బాలరాజు, సెక్రటరీ రాజేశ్వరరావు విద్యార్థులు శరత్, శ్రీకర్, సదానందం, రాఘవ , డా. రాధ, రమాదేవి , రాధిక , శ్రీదేవి , అశోక్, సురేష్ , తదితరులు పాల్గొన్నారు.



# డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు పెంచాలి

- ఎడిషన్ సెంటర్లకు నాలుగు కార్డుల విధానం సరికాదు
- గతంలో మాదిరి అందరికీ కార్డులు ఇవ్వాలి
- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నేతలు ఖదీర్, శ్రీనివాసరెడ్డి
- కలెక్టర్ అనుదీప్ కు వినతి...
ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**ఫిబ్రవరి 23 :**

డెస్క్ జర్నలిస్టులకు గతంలో మాదిరి అందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, డెస్క్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్ టీ) ఖమ్మం జిల్లా అడ్ హక్ కమిటీ కార్యదర్శి కేతిరెడ్డి అచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం చేసే చర్యలను ఖండించాలని కోరారు. డీజేఎఫ్ టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుశెట్టికి వినతి పత్రం సమర్పించారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. దీనికి ముందు డీ జే ఎఫ్ టీ తో కలిసి, టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ర్యాలీగా కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు. కలెక్టరేట్ గేటు ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు. డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం చేయొద్దు.. డెస్క్ జర్నలిస్టుల అక్రెడిటేషన్ల సంఖ్య భారీగా తగ్గించి అన్యాయం చేయొద్దని ఖదీర్, శ్రీనివాసరెడ్డి, అచ్చిరెడ్డి కోరారు. జీవో 252 ద్వారా అక్రిడిటేషన్లను పెంచుతున్నట్టే పెంచుతూ.. రకరకాల కొర్రీలు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిలో భాగంగానే డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల కుదించటాన్ని తీవ్ర అన్యాయంగా పరిగణిస్తున్నామని తెలిపారు. డెస్క్ జర్నలిస్టుల మధ్య అంతరాలు సృష్టించే విధంగా అక్రిడిటేషన్ల కార్డుల కేటాయింపులు ఉండటం సమంజసం కాదన్నారు. ఇటువంటి చర్యలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ప్రకటించారు. గతంలో ప్రతి జిల్లా (33 జిల్లాలు)కు ఐదుగురికి, ఎడిషన్ జర్నలిస్టులందరికీ అడ్రెడిటేషన్ కార్డులు వచ్చాయని తెలిపారు. ఇప్పుడు, కేవలం ఎడిషన్ సెంటర్ కు నాలుగు అక్రిడిటేషన్లు మాత్రమే ఇస్తామని నిబంధన పెట్టడం దారుణమన్నారు. ఈ నిబంధన వల్ల చాలామంది డెస్క్ జర్నలిస్టులు అక్రెడిటేషన్లకు దూరం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డెస్క్ జర్నలిస్టులు ఎడిషన్ కేంద్రాల్లోనే పనిచేసినా ఏ జిల్లాకు ఆ జిల్లా డెస్కులు వేరువేరుగా ఉంటాయని, ప్రతి జిల్లాకు ఒక ఇన్చార్జితో పాటు సలుగురికి పైగా సబ్ ఎడిటర్లు ఉంటారని చెప్పారు. ఒక్కో ఎడిషన్లో మూడు నుంచి ఆరు జిల్లాలున్నాయని వాటికి అనుగుణంగా అక్రిడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో ప్రకారం ఎడిషన్ కు నాలుగు కార్డులే ఇస్తే కనీసం ఆ జిల్లాల ఇన్చార్జిలకు కూడా అక్రెడిటేషన్లు వచ్చే పరిస్థితి లేదని అన్నారు. అక్రిడిటేషన్ లు లేని కారణంగా డెస్క్ జర్నలిస్టులు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమయ్యే ప్రమాదం ఉందని, విధులు ముగించుకొని అర్ధరాత్రి ఇండ్లకు చేరే డెస్క్ జర్నలిస్టులకు ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉంటుందో తెలియని పరిస్థితి ఉందని, అలాంటప్పుడు వారికి అక్రిడిటేషన్లు లేకపోతే రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. రకరకాల కొర్రీలతో అక్రిడిటేషన్లు కుదించటం అత్యంత దుర్మార్గమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎలాంటి కొర్రీలు లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, సహాయ కార్యదర్శి కూరాకుల గోపి, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఫయాజ్, గణేష్, టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు తురగ రాఘవేంద్ర మూర్తి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఎన్. మధుశ్రీ, జానీపాష, డీజేఎఫ్ టీ నాయకులు వీసారపు అంజయ్య, బంకా వెంకటేశ్వర్లు, ఉపేంద్ర, ప్రసాద్, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు చింతకాని ప్రసాద్, అర్షద్, గోపీ, షకీల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# మత్స్య పరిశ్రమ అభివృద్ధికి 5 వేల కోట్ల రూ.కేటాయించాలి

## మత్స్యకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పగడాల

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**ఫిబ్రవరి 23:**

రాష్ట్ర ప్రభుత్వం వచ్చే 2026- 27 సంవత్సర ప్రణాళిక బడ్జెట్లో మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమానికి 5000 కోట్ల రూపాయలు కేటాయించాలని మత్స్యకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పగడాల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం గ్రీవెన్స్ డే లో ఖమ్మం జిల్లా కలెక్టర్, జిల్లా మత్స్యశాఖ అధికారి గార్లకు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా చనిపోయిన మత్స్యకారుల కుటుంబాలకు ఇవ్వాల్సిన ఎక్స్ గ్రేషియో పెండింగ్ లో ఉన్న 986 కేసులకు ఈ బడ్జెట్లో నగదు కేటాయించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని, మత్సకార కుటుంబాల జీవిత భద్రతకు ఇన్సూరెన్స్, ఎక్స్ గ్రేషియో రూ.20 లక్షలకు పెంచాలి, అనారోగ్యం గుండెపోటు ఇతర వ్యాధులతో. చనిపోయిన వారికి కూడా వర్తింప చేయాలి తక్షణ ఆర్థిక సహాయం కింద రెండు లక్షల రూపాయలు వెంటనే ఇవ్వాలని, ప్రతి మత్స్య సొసైటీ జల వనరులకు సరిపడేంత చేప పిల్లలు, రొయ్య పిల్లలు కొనుగోలు కోసం 100% సబ్సిడీతో నేరుగా మత్స్య సొసైటీ ఖాతాలోనే నగదు జమ చేయాలి, టెండర్ల విధానాన్ని రద్దు చేయాలని, మత్స్యమిత్ర మహిళా గ్రూపుల స్కీమును పునరుద్ధరించాలి. ప్రతి గ్రూపుకు ఎలాంటి షరతులు లేకుండా 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించాలని, మత్స్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు డి. శ్రీనివాస్, ఎస్. కృష్ణారావు, ఆర్. ప్రకాష్, చింత కొండల్, హరి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన కలెక్టర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**ఫిబ్రవరి 23:**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. వేంసూరు మండలం మర్లపాడు గ్రామానికి చెందిన భీమిరెడ్డి పుల్లారెడ్డి భరణిపాడు నుంచి పర్వతాపురం ఆర్ అండ్ బీ రోడ్డు గుంతలతో అధ్వాన్నంగా ఉందని, భరణిపాడు కాలువ మీద ఉన్న వంతెన శిథిలావస్థలో ఉందని, వీటికి అవసరమైన మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ ఆర్ అండ్ బీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం ఖానాపురం హవేలికి చెందిన ఎన్. నటరాజ్ తాను దివ్యాంగుడినని తనకు సొంత ఇల్లు లేనందున ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.నేలకొండపల్లి మండలం అప్పల నర్సింహపురం గ్రామస్తులు తమ గ్రామంలో సెల్ఫోన్ సిగ్నల్ లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, గ్రామ ప్రజల ఇబ్బందుల దృష్ట్యా జియో టవర్ నిర్మించుటకు అనుమతించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డి విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. వైరా మున్సిపాలిటీ 14వ వార్డుకు చెందిన ఎస్సీ కాలనీ వాసులు నిరుపయోగంగా ఉన్న ఎన్.ఎస్.పి. కెనాల్ స్థలంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైరా మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.



# మహేందర్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం

- మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ జోనల్ సెక్రటరీ సీహెచ్ శంకర్ రావు.
- రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందించిన మజ్దూర్ యూనియన్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సౌత్ సెంట్రల్ రైల్వే లో ట్రాక్మేన్ గా పనిచేస్తూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన మహేందర్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ జోనల్ సెక్రటరీ కామ్రేడ్ సీహెచ్ శంకర్ రావు అన్నారు. సికింద్రాబాద్ డివిజన్ ఇంజనీరింగ్ విభాగంలో ట్రాక్మేన్ గా పని చేస్తున్న సుడి మహేందర్ రెడ్డి ఇటీవలే విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయాడు. మహేందర్ రెడ్డికి మజ్దూర్ యూనియన్ లో రూ. 100 సభ్యత్వం ఉంది. దీంతో శంకర్ రావు ఆదేశాల మేరకు యూనియన్ నాయకులు మరణించిన రోజునే తక్షణమే సహాయంగా రూ. 50000 నగదును కుటుంబ సభ్యులకు అందించి పరామర్శించారు. ఈ సందర్భంగా సోమవారం మహేందర్ రెడ్డి కుటుంబానికి 1,50,000 రూపాయల చెక్కును యూనియన్ కేంద్ర కార్యాలయంలో శంకర్ రావు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా డివిజన్ సెక్రటరీ పిల్లలమర్రి రవీందర్ తో కలిసి శంకర్ రావు మాట్లాడుతూ రైల్వే కార్మికుల సంక్షేమమే మజ్దూర్ యూనియన్ ప్రధాన లక్ష్యం అని అన్నారు. యూనియన్ లో వంద రూపాయల సభ్యత్వం ఉన్న కార్మికులు మరణిస్తే 2 లక్షల రూపాయలను ఇవ్వడం జరిగింది మజ్దూర్ యూనియన్ భరోసాగా అందిస్తున్నామని అన్నారు.మహేందర్ రెడ్డి కుటుంబానికి శాఖా పరమైన సేవలు అందేలా మజ్దూర్ యూనియన్ నిలబడుతుందని అన్నారు. యూనియన్ కార్మికులకే కాకుండా కార్మిక కుటుంబాలకు యూనియన్ అండగా ఉంటుందని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో సెంట్రల్ ఆఫీస్ బేరర్స్ సికింద్రాబాద్ డివిజనల్ సెక్రటరీ కామ్రేడ్ రవీందర్, డివిజనల్ ట్రెజరర్ కామ్రేడ్ నరసింహారెడ్డి, అసిస్టెంట్ డివిజనల్ సెక్రటరీ సీసీఎస్ ప్రెసిడెంట్ కామ్రేడ్ డాక్టర్ చిలుకు స్వామి, బ్రాంచ్ సెక్రటరీ కామ్రేడ్ కుమారస్వామి, చైర్మన్ ప్రభాకర్ , ట్రెజరర్ సాగర్, వైస్ చైర్మన్లు తిరుపతి, రమేష్, ఉదయ్ కుమార్, అసిస్టెంట్ సెక్రటరీ నరేందర్, ఘట్కేసర్ బ్రాంచ్ చైర్మన్ విజయ్ కుమార్ అసిస్టెంట్ సెక్రటరీ దిలీప్ ఆఫీస్ బేరర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పి రాజ్యమేలుతున్న అరాచకం

- బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.
- అండర్ బ్రిడ్జి వద్ద సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

రాష్ట్రంలో కనీసం పూర్తిస్థాయి హోంమంత్రిని సైతం నియమించకుండా శాంతి భద్రతను పూర్తిగా గాలికి వదిలేసి, సామాన్యుల ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నా ఏమాత్రం పట్టించుకోని రేవంత్ రెడ్డి ప్రభుత్వ మొండి వైఖరిని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తీవ్రంగా ఖండించారు. నిర్మల్‌లో కారులో ప్రయాణిస్తున్న ఓ కుటుంబాన్ని నడిరోడ్డుపై అడ్డగించిన కొందరు దుండగులు కనీసం ఆడబిడ్డ అని కూడా చూడకుండా అత్యంత దురుసుగా ప్రవర్తించి, దాడికి తెగబడ్డారు. ఇంతటి అమానుష ఘటనను యావత్ సమాజం ముక్తకంఠంతో ఖండిస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ, ఆ దుర్మార్గులపై ఇప్పటి వరకు కనీస చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటనని గంట ధ్వజమెత్తారు. సోమవారం అండర్ బ్రిడ్జి అడ్డాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బీజేపీ శ్రేణులు దగ్ధం చేశాయి. అనంతరం గంట రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావుని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని రవికుమార్ తీవ్రంగా ఖండిస్తూ, బాన్సువాడలో జరిగిన హింసలో గాయపడిన కుటుంబాలను పరామర్శించడానికి, అలాగే ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డిని కలవడానికి వెళ్తున్న రాష్ట్ర అధ్యక్షుడిని అడ్డుకుని అరెస్ట్ చేసి బొల్లారం జైలుకు తరలించడం అత్యంత బాధాకరం అని రవికుమార్ అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులను ముఖ్యంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిని ఈ విధంగా నిర్బంధించడం అనేది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ఈ చర్యపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలి. లేకపోతే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని గంట హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా ప్రబారి కొండపల్లి శ్రీధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, గోగుల రాణాప్రతాప్, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, కందిమల్ల మహేష్ బిజెపి నాయకులు గందె నవీన్ కుమార్, కనుకుంట్ల రంజిత్, ఎరుకుల రఘునారెడ్డి, జిల్లా, మండల పదాధికారులు, వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు, పలు మండలాల అధ్యక్షులు, బిజెపి నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రగతి నగర్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తా

- ఎమ్మెల్యే కె .ఆర్.నాగరాజు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రగతి నగర్ కాలనీలోని సి సి రోడ్లు శంకుస్థాపన చేయడానికి విచ్చేసిన ఎం యల్ ఏ కె.ఆర్. నాగరాజు ప్రగతి నగర్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి పలు సమస్యలు మీద వినతి పత్రం సమర్పించారు.ప్రగతి నగర్ కాలనీ, వరంగల్ గ్రేటర్ పరిధిలోని ఒక చిన్న కాలనీ. ఈ కాలనీలో సుమారు 50 గృహాలు 200 మంది ఓటర్లు నివసిస్తున్నారు. కాలనీని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కలిసి సమస్యలను వివరించారు.కాలనీలోని ప్రధాన సమస్యలు1. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల వర్షాకాలంలో నీరు నిల్వ ఉండి అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయి. 2. శానిటేషన్ సమస్యలు తీవ్రముగా ఉండి ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. 3. కాలనీలోని ప్రతి విద్యుత్ స్తంభానికి వీధి దీపాలు లేవు. 4. 100 ఫీట్ మెయిన్ రోడ్డుపై తగినంత వీధి లైటింగ్ లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో ప్రమాదాలకు అవకాశం ఉంది. ఈ సమస్యలను గౌరవ ఎమ్మెల్యే గారికి వివరించగా, ఆయన సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు అతిథులుగా స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్ 56వ డివిజన్ అధ్యక్షులు కొంక హరిబాబు పి.సి.సి ఎస్.సి సెల్ ప్రధాన కార్యదర్శి పూర్ణ చందర్ వివేక్ నగర్ కాలనీ అధ్యక్షులు ప్రభాకర్ ప్రగతి నగర్ కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ కార్యదర్శి బోయిని సమ్మయ్య చీఫ్ అడ్వైజర్ బక్కి యాదగిరి గౌరవ అధ్యక్షులు బూర నారాయణ గౌడ్ కే. సమ్మిరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్స్ చిట్యాల భద్రయ్య , శివానంద్ కోశాధికారి డా. పి. శ్రీనివాస్ జాయింట్ సెక్రెటరీలు సురేష్ , శివాజీ భూక్య ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆర్. కుమారస్వామి ఈసీ మెంబర్లు వి. రాజా నాయక్ , కొమురయ్య , శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి.మహిళా కమిటీ నాయకురాళ్లు చిట్యాల లావణ్య ఆర్. స్వరూప భూక్య లలిత యూత్ నాయకులుబోయిని శశి శైలేంద్ర, భూక్య నవీన్ కుమార్ నాయక్ అలాగే కాలనీ పెద్దలు సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.కాలనీ అభివృద్ధికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కమిటీ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడమైనది.



# జీ వి పి పాయింట్ లు శుభ్రం చేయని జవాన్ లకు జరిమానాలు

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.
- 4,9 డివిజన్ లలో శానిటేషన్ తనిఖీలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

చెత్త వేసే ప్రదేశాలు (జీ వి పి)శుభ్రం చేయని జవాన్ లకు జరిమానాలు విధించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముఖ్య ఆరోగ్యాధికారిని ఆదేశించారు.సోమవారం హన్మకొండ పరిధి 4, 9 డివిజన్ ల పరిధి లోని కాకతీయ కాలనీ అక్షర కాలనీ కే యు సి రోడ్డు ఓల్డ్ రాయపుర ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్రస్థాయిలో సానిటేషన్ పరిశీలనలో చేపట్టి సమర్థవంతం గా చేస్తుట్టకు జవాన్లకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ జీ వి పి లను క్లియర్ చేయని ఇద్దరు జవాన్లకు రూ.2 వేలు చొప్పున జరిమానాలు విధించాలని, నిర్దేశిత సమయం లో జీ వి పి పాయింట్ లను శుభ్రం చేయకపోవడం, ఓపెన్ డంప్ గార్బేజి ఎక్కువగా నిలిచి ఉండడం వల్ల అసహనం వ్యక్తం చేసిన కమిషనర్ పెనాల్టీ విధించాలని ఆదేశించారు.టైమ్ షెడ్యూల్ లో జీ వి పి లను క్లియర్ చేయించాలని సోర్స్ సెగ్రిగేషన్ లో వేగం పెంచాలని, స్వచ్ఛ ఆటో లు 100% తడి చెత్త సేకరణ చేయాలని,డ్రైన్ లను ఎప్పటికపుడు శుభ్రం చేస్తూ జవాన్ లకు కేటాయించిన రిజిస్టర్ లో ఆ రోజు చేసిన శానిటేషన్ కార్యక్రమాలను నమోదు చేయాలని పెద్దమ్మ గడ్డ వద్ద ఉన్న కల్వర్టు వద్ద ఉన్న ఓపెన్ డంప్ ను శుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈ ఈ రవి కుమార్ సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ ఏ ఈ హరి కుమార్ సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# టీజీ ఏడసెట్ 2026 నోటిఫికేషన్ విడుదల

**వరంగల్ బ్యూరో నిలగిరి వార్త**

ఎడ్ సెట్ పరీక్షకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి. వెల్లడించారు బ2026 నోటిఫికేషన్ విడుదల ఫిబ్రవరి 23 నుండి దరఖాస్తులు స్వీకరించబడ్డాయిమే 12న పరీక్ష జరగనుంది-2026 నోటిఫికేషన్ తేదీలను కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి ప్రకటించారు. ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ, పరీక్షకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను ఆయన వెల్లడించారు. ఫిబ్రవరి 23 నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించబడతాయి. ాజ, ాు,ాఎ అభ్యర్థులకు రూ. 550, దీజ, ాజ అభ్యర్థులకు దరఖాస్తు రుసుము రూ. 750గా నిర్ణయించబడింది -2026 నోటిఫికేషన్ విడుదల కాకతీయ -2026 నోటిఫికేషన్ తేదీలను ప్రకటించింది యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ, పరీక్షకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను ఆయన వెల్లడించారు. ఫిబ్రవరి 8 నుండి 23 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించబడతాయి. ాజ, ాు,ాఎ అభ్యర్థులకు రూ. 550, బీసీ, ఓసీ అభ్యర్థులకు దరఖాస్తు రుసుము రూ.750గా నిర్ణయించారు. ఏప్రిల్ 15ను చివరి తేదీగా నిర్ణయించారు. రూ.250 అదనపు రుసుముతో ఏప్రిల్ 22 నుండి దరఖాస్తులు స్వీకరిస్తారు. రూ.500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 27 నుండి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. రూ.1000 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 30 నుండి దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ సమయంలో జరిగిన తప్పులను సరిదిద్దుకోవడానికి మే 2 వరకు అవకాశం కల్పించారు. పరీక్షా కేంద్రాల వివరాలను మే 4న ప్రకటిస్తారు. చివరి అవకాశంగా, రూ.250 అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకునే సౌకర్యం కల్పించారు. మే 8 9 తేదీల్లో రూ. 5000 చెల్లించారు.“ హాల్ టిక్కెట్లను మే 9న వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకుంటారు. పరీక్ష మే 12న నిర్వహిస్తారు. మొదటి సెషన్ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండవ సెషన్ మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుంది. ప్రాథమిక కీని మే 15న విడుదల చేస్తారు. పరీక్ష కీపై అభ్యంతరాలను మే 17 నుండి స్వీకరిస్తారు. అభ్యంతరం తెలియజేయడానికి రూ. 500 రుసుము చెల్లిస్తారు. అభ్యంతరం సమర్థించబడితే, మొత్తాన్ని తిరిగి చెల్లిస్తారు. అభ్యంతరాలను 7 పని దినాలలోపు సమర్పించాలి. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 16 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించబడుతుందని వైస్ ఛాన్సలర్ తెలిపారు.



# జీ వి పి పాయింట్ లు శుభ్రం చేయని జవాన్ లకు జరిమానాలు: : బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

- 4,9 డివిజన్ లలో శానిటేషన్ తనిఖీలు

**23 ఫిబ్రవరి 2026:**

చెత్త వేసే ప్రదేశాలు (జీ వి పి)శుభ్రం చేయని జవాన్ లకు జరిమానాలు విధించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముఖ్య ఆరోగ్యాధికారిని ఆదేశించారు. సోమవారం హన్మకొండ పరిధి 4, 9 డివిజన్ ల పరిధి లోని కాకతీయ కాలనీ అక్షర కాలనీ కే యు సి రోడ్డు ఓల్డ్ రాయపుర ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్రస్థాయిలో సానిటేషన్ పరిశీలనలో చేపట్టి సమర్థవంతం గా చేస్తుట్టకు జవాన్లకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ జీ వి పి లను క్లియర్ చేయని ఇద్దరు జవాన్లకు రూ.2 వేలు చొప్పున జరిమానాలు విధించాలని, నిర్దేశిత సమయం లో జీ వి పి పాయింట్ లను శుభ్రం చేయకపోవడం, ఓపెన్ డంప్ గార్బేజి ఎక్కువగా నిలిచి ఉండడం వల్ల అసహనం వ్యక్తం చేసిన కమిషనర్ పెనాల్టీ విధించాలని ఆదేశించారు.టైమ్ షెడ్యూల్ లో జీ వి పి లను క్లియర్ చేయించాలని సోర్స్ సెగ్రిగేషన్ లో వేగం పెంచాలని, స్వచ్ఛ ఆటో లు 100% తడి చెత్త సేకరణ చేయాలని,డ్రైన్ లను ఎప్పటికపుడు శుభ్రం చేస్తూ జవాన్ లకు కేటాయించిన రిజిస్టర్ లో ఆ రోజు చేసిన శానిటేషన్ కార్యక్రమాలను నమోదు చేయాలని పెద్దమ్మ గడ్డ వద్ద ఉన్న కల్వర్టు వద్ద ఉన్న ఓపెన్ డంప్ ను శుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈ ఈ రవి కుమార్ సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ ఏ ఈ హరి కుమార్ సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వైస్ చైర్మన్ నరాల శేఖర్ కు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన పుల్కం రాజు వైస్ చైర్మన్ గా ఎన్నికైన నరాల శేఖర్ మేనేజర్ సంపత్ రెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డి వాసాల లావణ్య శ్రీనివాస్ రామతీర్థపు మాదవి వెంగళ అనిత శ్రీకాంత్ మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.





# కాంగ్రెస్ పార్టీ పై మండిపడ్డ బి.ఆర్.ఎస్ నాయకులు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్, క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా వేయడం పై బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, మహిళ నాయకులు రామాదేవి, బడికెల సంపత్, మద్ది శంకర్, ఓరుగొండ రాజశేఖర్ మాట్లాడుతూ క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలలో ప్రజాస్వామ్యం పరిహాసం చెందిందని అన్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామి పాలనలో భయానక వాతావరణం నెలకొందని అన్నారు. గెలుపొందిన కౌన్సిలర్లను డబ్బులతో కొనే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపణలు చేశారు. తెలంగాణ ఉద్యమకారులు ఉద్యమ నాయకుడి బాల్క సుమన్ పై అన్యాయంగా కేసులు పెట్టీ ఖైదు చేశారని అన్నారు.



## మన్నెగూడెం అంగన్వాడి కేంద్రం ప్రారంభించిన వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

- మన్నెగూడెం 2వ అంగన్వాడి ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో నూతన 2 వ సెంటర్ అంగన్వాడి భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు సమావేశంలో ఎంపిడిఓ తాసిల్దార్ గ్రామ సర్పంచ్ నివేదిత రెడ్డి ఉపసర్పంచ్ తేలు రాజేందర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ సైని మరియు గ్రామపంచాయతీ పాలకవర్గం వార్డు సభ్యులు మాజీ సర్పంచ్ నరేష్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అనిల్ రాజేందర్ అంగన్వాడి సెంటర్ కాంట్రాక్టర్ నర్సింగరావు మన్నెగూడెం పంచాయతీ సెక్రెటరీ దివ్య ప్రజా ప్రతినిధులు మరియు మన్నెగూడెం అంగన్వాడి టీచర్లు వినోద కవిత సుజాత రమాదేవి గ్రామ ప్రజలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## మేయర్ నుకలిసిన బిజెపినాయకులు బండారి లక్ష్మణ్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగర పాలక సంస్థ నూతనంగా మేయర్ పదవికి ప్రమాణ స్వీకారం చేసిన బిజెపి కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్. బిజెపి పార్టీ కొత్తపల్లి మండలం వన్నారం గ్రామ ఉపసర్పంచ్ బండారి లక్ష్మణ్ నేత మరియు బిజెపి నాయకులు కలిసి ఈరోజు మేయర్ ను శాలువా, బొకేతో సత్కరించారు ఇందు వాహాని మండల ప్రెసిడెంట్ వారాల అనిల్, గుంట సంజీవ్ 116వ బూత్ అధ్యక్షులు మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## హెల్మెట్ ధరిస్తే పూలతో సత్కారం వేములవాడ పోలీసుల వినూత్న అవగాహన

- హెల్మెట్ వినియోగంపై ప్రత్యేక అవగాహన
- పట్టణ సీఐ వీరప్రసద్ ట్రాఫిక్ సీఐ సురేష్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బ్రిడ్జి వద్ద పోలీసులు హెల్మెట్ ధరిస్తే పూలతో సత్కారం వేములవాడ పోలీసుల వినూత్న అవగాహన కల్పించారు హెల్మెట్ ధరించిన వారికి హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను గుర్తించి హెల్మెట్ ధరించని వారి చేత ధరించిన వారికి పూలతో సత్కారం చేయించారు హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే జరుగు ప్రమాదాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు ఏదైనా యాక్సిడెంట్ జరిగితే హెల్మెట్ ఉంటే తలకు ఎలాంటి దెబ్బలు తలగవని గుర్తించాలని వాహనదారులందరికీ ప్రత్యేక అవగాహన కల్పించారు తలకు చిన్న గాయమైన దానివల్ల ప్రాణాలు పోయే పరిస్థితి వస్తదని ఇట్టి విషయాన్ని ప్రయాణికులు గుర్తించాలని సిఐ తెలిపారు ఇచ్చట పట్టణ సిఐ వీరప్రసాద్ ట్రాఫిక్ సీఐ సురేష్ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కొలువుదీరిన నూతన మున్సిపల్ పాలకవర్గానికి సమస్యలు స్వాగతం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; నీలగిరి వార్త :**

కొత్తగా కొలువుదీరిన మున్సిపల్ పాలక వర్గాలకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఇచ్చిన హామీలను నెరవేర్చడం సవాల్‌గా మారింది. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. రోడ్లు, డ్రైనేజీలు కంపు కొడుతున్నాయి. అనేక వార్డుల్లో తాగునీటి సమస్యల నెలకొన్నది. కామారెడ్డి మున్సిపాలిటీలో ఏడు గ్రామ పంచాయతీల విలీనంతో పట్టణ విస్తీర్ణంతో పాటు జనాభా పెరిగింది. పెరిగిన జనాభాకు అనుగుణంగా నిధులు మాత్రం రావడం లేదు. దీంతో పట్టణ ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. కనీస మౌలిక సౌకర్యాలకు నోచుకోలేక పోతున్నారు. రెండేళ్లుగా మున్సిపాలిటీకి రావాల్సిన ఎలాంటి గ్రాంట్లు, నిధులు విడుదల కావడం లేదు. ఇటీవల ఇతర నిధులతో అక్కడక్కడ కొంతమేరకు అభివృద్ధి పనులు జరిగినా అవి నామమాత్రంగానే జరిగాయనే విమర్శలు ఉన్నాయి. కనీస మౌలిక సౌకర్యాలైన మంచినీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు, రోడ్లు, మురికి కాలువలు, పారిశుధ్య నిర్వహణ వంటి వసతుల కల్పన మున్సిపాలిటీ ప్రధాన బాధ్యత. పట్టణంలో చాలా చోట్ల అంతర్గత రోడ్లు మెరుగుపడిన ఇంకా కొన్ని చోట్ల పనులు పూర్తి చేయకుండా అసంపూర్తిగానే వదిలిపెట్టారు. పారిశుధ్య నిర్వహణ పనులు సక్రమంగా చేపట్టడం లేదు. ఇన్ని సమస్యలు, సవాళ్ల మధ్య కొత్త పాలకవర్గం కామారెడ్డిలో మున్సిపాలిటీలో పాలనా పగ్గాలు చేపట్టనుంది. కామారెడ్డి మున్సిపాలిటీలో ఏడు గ్రామ పంచాయతీలు గత పాలకవర్గం కంటే ముందే విలీనమయ్యాయి. గత పాలకవర్గం ఆశించిన స్థాయిలో విలీన పంచాయతీల్లో అభివృద్ధి పనులతో పాటు కనీస సౌకర్యాలను కల్పించకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే కొట్టుమిట్టాడుతున్నాయి. చాలా గ్రామాల్లో మురికి కాలువలు లేకపోవడంతో ఇళ్ల మధ్యలో గల రోడ్లపై నుంచి మురికి నీరు ప్రవహిస్తున్నాయి. దీంతో దుర్వాసనతో పాటు దోమలు విజృంభిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కనీసం ప్రస్తుత కొత్త పాలకవర్గమైనా విలీన పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపడతారని ప్రజలు ఆశిస్తున్నారు. కామారెడ్డి మున్సిపాలిటీలో ప్రధాన రోడ్లపై కోట్లాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్, హైమాస్ట్ లైట్లు వెలగడం లేదు. దీంతో వాహనదారులతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత సంవత్సరం జనవరి నెలలో మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో 15 ఆర్థిక సంఘం నిధులు కూడా నిలిచిపోయాయి. దీంతో పట్టణ ప్రజల నుంచి వివిధ రూపాల్లో వసూలవుతున్న జనరల్ ఫండ్



నిధులే మున్సిపాలిటీకి ప్రధాన ఆదాయ వనరుగా మారింది. ఆ నిధులు కూడా ఉద్యోగుల జీతభత్యాలు, కరెంట్ బిల్లులు, వాహనాలు, కార్యాలయాల నిర్వహణ తదితర ఖర్చులకు సరిపోవడం లేదు. ప్రతి నెల నిర్వహణ భారాన్ని తగ్గించేందుకు అధికారులు స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూ పన్నులు వసూలు చేస్తూ నెట్టుకొస్తున్నారు. దీంతో పట్టణంలో రెండేళ్లుగా అభివృద్ధి పనులు పూర్తిగా పడకేశాయి. విలీన గ్రామపంచాయతీ లతో పాటు పట్టణ ప్రజలు కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరుతున్నారు. కామారెడ్డి మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇప్ప ఉమారాణి ఎన్నిక కావడంతో పట్టణ ప్రజలు ఆమెపై ఎన్నో ఆశలు పెట్టుకుంటున్నారు. గత పాలకవర్గం లో చేయని అభివృద్ధి పనులతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రస్తుత చైర్ పర్సన్ శ్రద్ధ వహిస్తారని ఆశిస్తున్నారు. కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన ఇప్ప ఉమారాణి సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. దీంతో నూతన పాలకవర్గం పూర్తి స్థాయిలో కొలువుదీరి పాలనను సాగించనున్నారు. అయితే నూతన పాలకవర్గానికి సమస్యలు స్వాగతం పలకనున్నాయి. వారిపైనే ప్రజలు గంపెడు ఆశలు పెట్టుకున్నారు. ఈ పాలకవర్గం అయినా తమ సమస్యలు పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు... 16 కేంద్రాల్లో పరీక్షలు

- హాజరుకానున్న 8,106 మంది ఫస్ట్, సెకండియర్ విద్యార్థులు
- సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఈ నెల 25 వ తేదీ నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు పకడ్బందీగా చేశారు. జిల్లాలోని 16 పరీక్షా కేంద్రాల్లో సర్వం సిద్ధం చేశారు. పరీక్ష సమయానికంటే విద్యార్థులు గంట ముందే చేరుకోవాలి. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధం. ఈ ఏడాది పరీక్ష కేంద్రాల్లోకి నిమిషం ఆలస్యమైన అనుమతించకపోవడం నిబంధనను ప్రభుత్వం ఎత్తివేసింది. నిర్ణీత సమయం 09.00 గంటల తరువాత ఐదు నిముషాల లోపు చేరుకోవాలి.

**ఉదయం 9 గంటల నుంచి..**

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 4046, సెకండ్ ఇయర్ విద్యార్థులు 4060 పరీక్షకు హాజరు కానున్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలు ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే నెల (మార్చి 16వ తేదీ) దాకా నిర్వహించనున్నారు. పరీక్షలు ఉదయం 9 గంటలకు మొదలై మధ్యాహ్నం 12 గంటల వరకు చేపట్టనున్నారు. జిల్లాలో మొత్తం 16 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.

గవర్నమెంట్ జూనియర్ కాలేజీ బాయ్స్ సిరిసిల్ల, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గర్ల్స్ సిరిసిల్ల, సహస్ర జూనియర్ కాలేజీ సిరిసిల్ల, సాయిశ్రీ జూనియర్ కాలేజీ సిరిసిల్ల, టీజీఎస్ డబ్ల్యూఆర్జేసీ బద్దెనపల్లి, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ బాయ్స్ వేములవాడ, వివేకానంద జూనియర్ కాలేజీ వేములవాడ, సుమిత్ర శ్రీ ఒకేషనల్ జూనియర్ కాలేజీ వేములవాడ, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ కోనరావుపేట, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఇల్లంతకుంట, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ చందుర్తి, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ రుద్రంగి, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గంభీరావుపేట్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ముస్తాబాద్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఎల్లారెడ్డిపేట్, రాచర్ల జూనియర్ కాలేజీ గొల్లపల్లిలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేశారు. మూడు సెట్ల ప్రశ్నాపత్రాలు పోలీస్ స్టేషన్లకు చేర వేశారు. కంట్రోల్ రూమ్ నెంబర్ 8333916289 అందుబాటులో ఉంటుంది.

**144 సెక్షన్ అమలు..**

ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. అలాగే పరీక్ష కేంద్రాల సమీపంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని, పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని అధికారులు సూచించారు. హాల్ టికెట్లు ౧+దీ×జు వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలి. విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టికెట్లు వెంట తీసుకురావాలని తెలిపారు.

**పర్యవేక్షణకు బృందాలు..**

పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశారు.



ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించారు. 350 నుంచి 400 మంది ఇన్విజిలెటర్లను నియమించారు.

**ప్రశాంతంగా పరీక్షలు రాయాలి**

పరీక్షలు రాసే విద్యార్థులు కేంద్రాలకు గంట ముందే అనుమతిస్తారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేశాం. విద్యార్థులు ఒత్తిడిలోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి.

**- గరిమ అగ్రవాల్, ఇంచార్జి కలెక్టర్**

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్షలు... జరిమానాలు తప్పవు తస్మాత్ జాగ్రత్త

- రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.
- గడిచిన 20 రోజులలో సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో 364 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు
- సిరిసిల్ల పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న డ్రంక్ డ్రైవ్ తనిఖీల్లో పాల్గొన్న సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా విస్తృతంగా ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.... సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రతి రోజు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇందులో భాగంగా గడిచిన 20 రోజులలో సబ్ డివిజన్ పరిధిలో 364 మశీదిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటుగా కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని, జిల్లాలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతో పాటుగా,మద్యం సేవించి పట్టుబడిన వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పాల్గొన్న పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ,ట్రాఫిక్ ఎస్.ఐ శ్రీకాంత్,సిబ్బంది పాల్గొన్నారు.



# రాజకీయ లబ్ధి కోసమే కళాశాల ఆస్తుల వివాదం

**- ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**

రాజకీయ లబ్ధి కోసమే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆస్తుల అంశాన్ని తెరపైకి తెచ్చారని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం ఆయన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, రెవెన్యూ అధికారులను కలిసి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూముల విషయంలో నిజాలు బయట పెట్టాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. డిగ్రీ కళాశాల ఆస్తుల విషయంలో తాను, తన తండ్రి ఏ తప్పు చేయలేదని నిరూపించుకోవాల్సిన బాధ్యత తనపై ఉందని ఎమ్మెల్యే కేవీఆర్ అన్నారు. నిజాయితీగా ఉన్నవాళ్లకు భయం ఉండదని పేర్కొన్నారు. ప్రభుత్వంలో వాళ్లే ఉన్నారని, రెండు నిమిషాలలో డాక్యుమెంట్స్ తెప్పించే అధికారం ఉందన్నారు. అలాంటపుడు ఈ రచ్చ ఎందుకు.. గొడవ ఎందుకు అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఇదంతా చేస్తున్నారని ఆరోపించారు. 2004 నుంచి 2009 వరకు మంత్రిగా ఉన్న షబ్బీర్ అలీ నాడు ఏమి చేయలేదని, ప్రస్తుతం ప్రభుత్వ సలహాదారుగా ఉన్న ఆయన సీఎం ద్వారా రికార్డులు తెప్పించుకోవచ్చని తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. దీనికి కచ్చితంగా ముగింపు పలుకుతానని తెలిపారు.'263 ఎకరాల్లో భూమిలో 1964 నుంచి ఇప్పటివరకు ఏ భవనానికి ఎంత స్థలం కేటాయించారు.. ప్రజా ప్రయోజనాల కోసం చేసారా.. స్వార్థ ప్రయోజనాల కోసం చేసారా అనేది నిగ్గు తేల్చాలని కలెక్టర్‌ను కోరాను' అని ఎమ్మెల్యే తెలిపారు. కళాశాల ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా భూ సేకరణ చేయడం వల్లే కామారెడ్డిలో అన్ని రకాల ప్రభుత్వ భవనాలు, కళాశాలలు వచ్చాయని, లేకపోతే కామారెడ్డి లో ఏమి ఉండేవి కాదన్నారు. 2004-09 వరకు మంత్రిగా ఉన్న షబ్బీర్ అలీ తెలంగాణ యూనివర్సిటీని కామారెడ్డికి తెచ్చే దమ్ము, తెలివి లేదా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఒక్క మండలానికి కూడా మోడల్ పాఠశాల తెలేదని



విమర్శించారు. తాను జెడ్పీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు సదాశివనగర్‌కు మోడల్ స్కూల్ తెచ్చానని కేవీఆర్ తెలిపారు. కర్షక్ బీఈడీ, ఇంజినీరింగ్ కళాశాల హైదరాబాద్ వెళ్లిపోతే ఏమి చేశాడని షబ్బీర్‌ను ప్రశ్నించారు. 8.20 ఎకరాల కళాశాల మైదానం దున్నితే దాని వెనకాల ఉన్నది ఎవరని నిలదీశారు. తెరవెనుక రాజకీయ శక్తులు లేకపోతే ఇతర ప్రాంతం వాళ్లు కళాశాల భూమిపై కన్ను ఎలా వేస్తారన్నారు. ఇప్పటికి కామారెడ్డిలో ఆరుగురు బీజేపీ కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారని, తనను లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందని ఇంట్లో ఉంచారని, కాంగ్రెస్ వాళ్లను మాత్రం ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. దీనిని బట్టి పోలీసులు ఏం చేస్తున్నారో అర్థం చేసుకోవాలన్నారు. తనకు ప్రాణభయం లేదని, రేపటి నుంచి ప్రాణభయం ఎలా ఉంటుందో వాళ్లకు చూపిస్తానని పేర్కొన్నారు. ఉండేది ఒకరోజు పోయేది ఒకరోజు.. పోయేముందు ఖచ్చితంగా తన వెంట 10 మందిని తీసుకెళ్తానని తెలిపారు.

# ఎల్ అండ్ టి నుంచి మెట్రో రైలు పూర్తి స్వాధీనం

**- మెట్రో విస్తరణకు తొలగనున్న అడ్డంకులు- స్వాధీన ప్రక్రియ పర్యవేక్షణకు భట్టి ఆధ్వర్యంలో ఉపసంఘం**

**- మార్చి 31లోగా మెట్రో స్వాధీన ప్రక్రియ పూర్తికి నిర్ణయం- డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా వైద్యవిధాన పరిషత్**

**- ఖమ్మం జిల్లాలో టిటిడి నిర్మాణాలకు 20 ఎకరాలు - మహబూబాబాద్ జిల్లా గుమ్మడూరులో జేఎన్‌టీయూకు 70 ఎకరాలు**

**- అన్ని జిల్లా కేంద్రాల్లో కాంగ్రెస్ కార్యాలయాలకు భూ కేటాయింపులు**

**- మార్చి 16 నుంచి 30 వరకు అసెంబ్లీ సమావేశాలు- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు**

**హైదరాబాద్,ఫిబ్రవరి23 నీలగిరి వార్త**

హైదరాబాద్ మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ క్యాబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే దీనిపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. స్వాధీనం చేసుకునే ప్రక్రియను పర్యవేక్షించడానికి మంత్రి వర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని ఈ కమిటీలో.. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు సభ్యులుగా ఉంటారు.. ఇకపోతే మార్చి 16 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. 30 వరకు ఈ సమావేశాలు జరుగుతాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించిన గవర్నర్ ప్రసంగం ఉంటుంది. 20న బడ్జెట్ ప్రవే శ పెడతారు. దీనికి కేబినేట్ ఆమోదం తెలిపింది. ఇకపోతే మెట్రోకు సంబంధించ గత ఏడాది సూత్రప్రాయంగా జరిగిన ఒప్పందంలో రూ.2 వేల కోట్ల ఈక్విటీని ఏకమొత్తంగా ఎల్‌అండ్‌టీకి చెల్లించేలా.. రూ.13 వేల కోట్ల రుణాలను ప్రభుత్వం బదలాయించుకునేలా అవగాహనకొచ్చిన సంగతి తెలిసిందే. ఆ తర్వాతే స్వాధీన ప్రక్రియ మొదలైంది. మెట్రో ఆస్తులు, వాటి విలువను ఐడీబీఐ క్యాపిటల్.. రైళ్లు, ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థ వంటి సాంకేతిక అంశాలపై డీఎంఆర్సీ మదింపు చేసి ప్రాథమిక నివేదికలిచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. హైదరాబాద్ మెట్రోపై తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోని నిర్వహిస్తున్న ఎల్‌అండ్‌టీ నుంచి పూర్తిగా ప్రభుత్వాధీనంలోకి తీసుకునేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ప్రకారం మార్చి 31వ తేదీలోపు మెట్రోను పూర్తిగా స్వాధీనం చేసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఈ టేకోవర్ మొత్తం విలువ సుమారు రూ.15,000 కోట్లుగా అంచనా వేసింది. ఇందులో మెట్రోపై ఉన్న అప్పులు రూ.13,000 కోట్లు కాగా, ఎల్ అండ్‌టీ సంస్థ ఈక్విటీ వాటా రూ.2,000 కోట్లుగా ఉంది. మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలంటే మొదటి దశ పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని కేంద్ర ప్రభుత్వం షరతు విధించింది. ఈ నేపథ్యంలోనే మెట్రోను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకునే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయంతో హైదరాబాద్ మెట్రో విస్తరణకు మార్గం సుగమం కానుంది. నగరంలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆధీనంలోకి మెట్రో వచ్చిన తర్వాత.. మెట్రో విస్తరణ వేగవంతం అవుతుంది. ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుంది. రవాణా వ్యవస్థపై ప్రభుత్వానికి పూర్తి నియంత్రణ ఉంటుంది. భవిష్యత్ ప్రాజెక్టులకు కేంద్ర సహాయం పొందడం సులభం అవుతుంది. ఇది నగర అభివృద్ధికి కీలక నిర్ణయంగా భావిస్తోంది. ఇకపోతే ఈ సమావేశంలో రాష్ట్ర పురోగతికి సంబంధించి పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. వైద్య విధాన పరిషత్‌లో మార్పులు , భూ కేటాయింపులపై కేబినెట్ ముద్ర వేసింది. రాష్ట్రంలోని వైద్య రంగంలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. 'తెలంగాణ వైద్య విధాన పరిషత్' పేరును ఇకపై 'డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్'గా మారుస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మార్పుతో పాటు, ఇప్పటివరకు పరిషత్ పరిధిలో ఉన్న ఉద్యోగులను పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులు గా పరిగణించాలని నిర్ణయించారు. దీనివల్ల వేలమంది వైద్య సిబ్బందికి లబ్ది చేకూరనుంది. రాజకీయ పార్టీల బలోపేతానికి సంబంధించి కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల నిర్మాణానికి భూమిని కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.మరికొన్ని కీలక భూ కేటాయింపులపై కూడా కేబినెట్ స్పష్టతనిచ్చింది. ఖమ్మం జిల్లాలో టీటీడీ ఆలయ నిర్మాణం లేదా ఇతర ఆధ్యాత్మిక సేవల కోసం 20 ఎకరాల భూమిని కేటాయించారు. మహబూబాబాద్ జిల్లా గుమ్మడూరు లో కొత్తగా జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కాలేజీ నిర్మాణానికి గాను 70 ఎకరాల భారీ కేటాయింపుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పరిపాలనా సౌలభ్యం కోసం , రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం తీసుకున్న ఈ నిర్ణయాలు తక్షణమే అమలులోకి రానున్నాయి. స్వల్ప అనారోగ్యం కారణంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశానికి హాజరు కాలేదు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన జనగణనపై మంత్రిమండలి భేటీలో కీలక చర్చ జరిగింది. ఈ చర్చలో జనగణన వివరాలను తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వెల్లడించారు. రెండు దశల్లో జనగణన పక్రియ 2027 ఫిబ్రవరిలో రెండో దశ ప్రారంభం కానుంది. జనగణన కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లపై మంత్రివర్గంలో చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన జన గణన పక్రియను చేపట్టేందుకు ప్రభుత్వం కీలక ఆమోదం తెలిపింది. ఈ భారీ కార్యక్రమాన్ని రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సర్వసన్నద్ధమవుతోంది. ఈ సమావేశంలో ముఖ్యంగా నిర్ణీత షెడ్యూల్ ప్రకారం జరగాల్సిన తొలి విడత ఇండ్ల గణన అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ రామకృష్ణరావు ఈ పక్రియకు సంబంధించిన ఏర్పాట్లను కేబినెట్‌కు వివరిస్తూ, మే 11వ తేదీన ఈ గణనను ప్రారంభించి జూన్ 9వ తేదీ వరకు పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ హౌజ్ లిస్టింగ్ పక్రియ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్దేశిరచిన 34 ప్రశ్నలతో కూడిన నమూనా పత్రాన్ని ప్రభుత్వం వినియోగించనుంది. క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు సేకరించేందుకు సుమారు 84 వేల మంది ఎన్యూమ రేటర్లను, వారికి దిశానిర్దేశర చేసేందుకు నోడల్ ఆఫీసర్లను కలిపి మొత్తం 89 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులను ఈ విధుల్లో భాగస్వాములను చేయనున్నారు. తొలి దశ విజయవంతంగా ముగిసిన తర్వాత, అసలైన రెండో దశ జన గణన పక్రియను వచ్చే ఏడాది అంటే 2027 ఫిబ్రవరిలో చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతుల అంచనాకు ఈ గణన ఎంతో కీలకం కానున్న నేపథ్యంలో, ఎలాంటి లోపాలు లేకుండా ఈ పక్రియను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో ఎన్యుమరేటర్లతో పాటు నోడల్ ఆఫీసర్లు మొత్తం 89 వేల మంది ఉద్యోగులు జనగణన పక్రియలో పాలుపంచుకుంటారని తెలిపారు.

# పలు జిల్లాల్లో వడగళ్ల వాన

**పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం**

**పంటలకు తీవ్రంగా నష్టంతో రైతుల ఆందోళన**

**హైదరాబాద్,ఫిబ్రవరి23 నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సోమవారం అకస్మాత్తుగా వడగళ్లతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. వాతావరణం ఒక్కసారిగా మారిపోయి.. వడగళ్లు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సిద్దిపేట జిల్లా, నిర్మల్ జిల్లాల్లో వడగళ్ల వర్షం బీభత్సం సృష్టించింది. ఈ వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లగా, విద్యుత్ సరఫరాకి కూడా అంతరాయం కలిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాంతంలో వడగళ్ల వాన తీవ్రంగా కురిసింది. భారీ గాలులు, వడగళ్ల కారణంగా పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. విద్యుత్ వైర్లు తెగిపడటంతో స్థానికంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వడగళ్ల వాన కారణంగా ముఖ్యంగా మిర్చి, పత్తి, ఇతర వాణిజ్య పంటలకు భారీ నష్టం వాటిల్లింది. ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన రైతులు ఒక్కసారిగా నష్టపోవడంతో ఆందోళన చెందుతున్నారు. సిద్దిపేట జిల్లాలోని చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూల్మిట్ట మండలాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. గాలుల తీవ్రతకు చెట్లు విరిగిపడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. అలాగే సిద్దిపేట, దుబ్బాక పట్టణాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షపు నీటితో పలు రహదారులు జలమయ మయ్యాయి. రోడ్లపై నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో కూడా ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. వర్షంతో కొన్ని ప్రాంతాల్లో చెట్లు విరిగిపడటం, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడం వంటి సమస్యలు తలెత్తాయి. ఈ వర్షాలతో తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఇప్పుడిప్పుడే ఎండ తీవ్రత పెరుగుతండగా.. ఒక్కసారిగా వడగళ్ల వాన, ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో ప్రజలకు ఉపశమనం లభించింది. అయితే రైతులకు మాత్రం తీవ్ర నష్టం కలిగింది. వడగళ్ల వాన కారణంగా ముఖ్యంగా మిర్చి, పత్తి, కూరగాయల పంటలు, ఇతర వాణిజ్య పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వడగళ్ల వర్షంతో పంటలు నేలకూలిపోయాయి.

# పునర్వికా వైద్యం కోసం విరాళాలు సేకరణ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి సేవ్ పునర్విక అంటూ మండల కేంద్రమైన తాళ్లపూడి లో సాయి స్ఫూర్తి ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో సోమవారం విరాళాలు సేకరించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఖరీదైన వైద్య ఖర్చులు నిమిత్తం సాయి స్ఫూర్తి యాజమాన్యం స్పందించి తమ వంతు ఆర్థిక సహాయం చేస్తూ తాళ్లపూడి లో ర్యాలీగా వెళ్లి విరాళాలు సేకరించినట్లు ఆస్పత్రి సి.ఈ.ఓ గూడా విజయరాజు, మేనేజింగ్ పార్టనర్ సుధీర్ లు తెలిపారు. పంచాయతీ కార్యాలయం నుండి ప్రక్కిలంక టి జంక్షన్ వరకు ర్యాలీగా వెళ్లి సేవ్ పునర్విక అంటూ నినాదాలు చేశారు. అరుదైన వ్యాధి తో బాధ పడుతూ,రు 16 కోట్లా రూపాయల విలువైన వైద్య చికిత్స ఖర్చులు అవసరమైన పునర్విక కోసం ప్రతి ఒక్కరు స్పందించాల్సి ఉందన్నారు. ఈ ర్యాలీ లో ఆటో యూనియన్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.




# కుమ్మెర ఘటనపై సిరిసిల్ల జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆగ్రహం

**- హత్య కేసు నమోదు చేసి, దోషులను కఠినంగా శిక్షించాలి**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ డిమాండ్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**




నాగర్‌కర్నూల్ జిల్లా, కుమ్మెర గ్రామంలో రజక సామాజిక వర్గీయులపై జరిగిన దాడి అత్యంత హేయమైనదని, ఇది ముమ్మాటికీ కుల అహంకారంతో కూడిన రాక్షసత్వమని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. దైవ దర్శనం కోసం గుడికి వెళ్లిన వెనుకబడిన వర్గాల ప్రజలపై దాడులు చేయడం ఈ కాలంలో కూడా కొనసాగడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కుల వివక్షతో మహిళలను, పురుషులను చితకబాదడమే కాకుండా, కనీసం కనికరం లేకుండా రెండు నెలల పసికందును తన్ని చంపడం మనుషులు చేసే పని కాదని, ఇది రాక్షసత్వమని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి స్వయంగా జోక్యం చేసుకుని ప్రత్యేక విచారణాధికారిని సిట్ నియమించాలని, నిందితులపై సెక్షన్ 302 కింద హత్య కేసు నమోదు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష పడేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితులకు తక్షణమే రక్షణ కల్పించి, రూ. కోటి నష్టపరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని, గ్రామాల్లో వేళ్లూనుకుపోయిన కుల వివక్షపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని బత్తుల మహేందర్ యాదవ్ హెచ్చరించారు.

# వేములవాడలో అక్రమ మద్యం స్వాధీనం నిందితుడిపై కేసు నమోదు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో భారీగా మద్యం పట్టుబడింది పట్టణ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వీర ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. శాస్త్రి నగర్‌కు చెందిన కోలా మారుతి అక్రమంగా మద్యాన్ని నిల్వ ఉంచినట్లు సమాచారం రావడంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా వివిధ రకాలకు చెందిన మొత్తం 120.4 లీటర్ల మద్యం సీసాలు, టిన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న మద్యం విలువ సుమారు రూ. 54,589/- ఉంటుందని అధికారులు అంచనా వేశారు. అక్రమంగా మద్యం రవాణా చేసినా నిల్వ ఉంచినా కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు ప్రారంభించినట్లు ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు.

# ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- 25 మంది సర్వేయర్లకు లైసెన్స్ పత్రాల పంపిణీ**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

లైసెన్సుడు సర్వేయర్లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం 25 మంది సర్వేయర్లకు లైసెన్స్ పత్రాలు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకొని, పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన జిల్లాకు చెందిన 66 మంది సర్వేయర్లకు లైసెన్సులు గతంలో అందజేసిందని గుర్తు చేశారు. గత ఏడాది జిల్లాకు చెందిన సివిల్ విభాగంలో ఉత్తీర్ణత సాధించిన వారికి 50 రోజుల పాటు శిక్షణ ప్రభుత్వం అందించిందని, వారిలో శిక్షణ పూర్తి చేసుకొని పరీక్షలో పాస్ అయిన 25 మందికి లైసెన్స్ పత్రాలను అందించామని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.లైసెన్స్ పొందిన వారు అందరూ వారికి కేటాయించిన మండలాల్లో అందుబాటులో ఉండాలని, ఉత్తమ సేవలు అందించాలని సూచించారు కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాస్ నటరాజ్ సిబ్బంది ఉన్నారు.



# మానవత స్వచ్ఛంద సేవసంస్థ ఆర్థిక సాయం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి గ్రామవాసి పెద్దవాడు నారాయణ రావు కు వైద్య ఖర్చులకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తాళ్లపూడి శాఖ ఆధ్వర్యంలో ఆరు వేల రూపాయల ఆర్థికసాయం అంద చేసినట్లు మానవత అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్ తెలిపారు.ఆపదలో ఉన్నవారికి విద్య వైద్య సహాయల కోసం తప్పని సరిగా తమ సంస్థ నుండి సహకారం అందిస్తామని మానవత చైర్మన్ సింహాద్రి జనార్ధన్ తెలిపారు. సభ్యులు ఆనజనేయులు, టి.ఎన్.బి గుప్తా, హనుమంతరావు వెంకటేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.



## పునర్విక వైద్య చికిత్స కోసం విరాళాలుసేకరణ

**కొవ్వూరు నీలగిరి వార్తాపదినిది**

కొవ్వూరు : పునర్విక ఆపరేషన్ కొరకు ఫండ్ కలెక్ట్ చేస్తున్న కొవ్వూరు ఇన్స్టాగ్రామ్ పేజ్ నిర్వాహకులు యువకులు ఆధ్వర్యంలో సోమవారం కొవ్వూరు పట్టణంలో విరాళాలు సేకరించే కార్యక్రమాన్ని చేపట్టారు. కర్నూలు జిల్లాకు చెందిన 11 నెలల చిన్నారి పున్వారిక ఎస్ఎంఎస్ అనే అరుదైన ప్రాణాంతకరమైన జన్యు పరమైనవ్యాధితో బాధపడు తుంది ఈ వ్యాధిని నయం చేయడానికి రు. 16 కోట్లు ఇంజక్షన్ ఆ పాపకు ఇవ్వాలని ఖరీదైన వైద్య ఖర్చులు నిమిత్తం తమ వంతు ఆర్థిక సహాయం చేయడానికి కొవ్వూరు పట్టణంలో కొవ్వూరు ఇన్స్టాగ్రామ్ పేజీ నిర్వహకులు యువకులు విజయ విహార్ సెంటర్ నుండి మెరక వీధి వరకు ర్యాలీగా వెళ్ళి విరాళాలు సేకరించారు సేవ్ పునర్విక అంటూ నినాదాలు చేశారు. అరుదైన వ్యాధి తో బాధ పడుతూ, కోట్లాది రూపాయల విలువైన వైద్య ఖర్చులు అవసరమైన పునర్విక కోసం ప్రతి ఒక్కరు స్పందించాల్సి ఉందన్నారు.




## గంజాయి రవాణా కేసులో వ్యక్తికి సంవత్సరం జైలు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు గంజాయి ఆక్రమణ రవాణా చేస్తూ మాదక ద్రవ్యాల నిరోధక చట్టం ప్రకారం రెండు కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్న కొవ్వూరు పట్టణానికి చెందిన యజ్జల సాయి కార్తీక్ అనే యువకుడిని పోలీసులు జైలు నిర్బంధానికి తరలించారు. కొవ్వూరు పట్టణ సీఐ పి. విశ్వం తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన సాయి కార్తీక్ 2012 లో గంజాయి ఆక్రమణ రవాణా చేస్తూ పట్టుబడడంతో పట్టణ పోలీస్ స్టేషన్లో రెండు కేసులులో నిందితుడని తెలిపారు. ఆ కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్న అతను తన తీరు మార్చుకోకుండా మాదక ద్రవ్యాల ఆక్రమణ రవాణా తో పాటు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న దృష్ట్యా జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాలతో కొవ్వూరు డీఎస్పీ జి. దేవకుమార్ ఆధ్వర్యంలో సోమవారం సాయి కార్తీక్ ను అదుపులోకి తీసుకుని జైలు నిర్బంధం కోసం రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి తరలించామని అన్నారు.




## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : ఇంటర్మీడియట్ మొదటి ఏడాది పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. కొవ్వూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసి పరీక్ష కేంద్రానికి విద్యార్థులు పరీక్షలు రాశారు. సోమవారం నిర్వహించిన తెలుగు, హిందీ, సంస్కృత, ఒకేషనల్ బిఎఫ్సి పరీక్షలకు 314 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 15 గైర్హాజర్ అయ్యారని, 299 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఎగ్జామినేషన్ ఇంచార్జ్ ఎస్. రాంబాబు తెలిపారు.



## రౌతు సూర్యప్రకాశరావుని కలిసిన తోట

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా తోట రామకృష్ణ నియమితులైన సందర్భంగా రాజమండ్రి రూరల్ మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రౌతు సూర్యప్రకాశరావు ని సోమవారం రాజమండ్రి స్వగృహం లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా సూర్యప్రకాశరావు తోట రామకృష్ణ కి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు ఇంటి వీర్రాజు, తాళ్లపూడి మండలం కాపు సంఘం అధ్యక్షుడు నామా ప్రకాశం పాల్గొన్నారు.



# పిఎసిఎస్ ఉద్యోగుల వంటా-వార్పు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కొవ్వూరు పట్టణం లో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వద్ద బ్యాంకు పరిధిలోని సహకార సంఘం ఉద్యోగులు సోమవారం తమ డిమాండ్లు పరిష్కరించాలని 6 వ రోజు నిరసన తెలియజేసి వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐటియు తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు ఎం సుందరం బాబు సహకార సంఘం ఉద్యోగుల రిలే నిరాహార దీక్ష కార్యక్రమానికి మద్దతు తెలిపారు ఆయన మాట్లాడుతూ సహకార సంఘం ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దొమ్మేరు సొసైటీ కార్యదర్శి కరిబండి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర సహకార సంఘ ఉద్యోగుల ఐక్యవేదిక పిలుపుమేరకు సహకార సంఘాల ఉద్యోగస్తులు 6 వ రోజు సమ్మెలో పాల్గొన్నామని తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కోసం సమ్మెను కొనసాగుతుందని ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలు పెంచాలని జీవో నెంబర్ 36ని వెంటనే అమలు చేయాలని 2019 తర్వాత నియమించిన సిబ్బందిని పర్మినెంట్ చేయాలని 2019-24 వేతన సవరణ అమలు చేయాలని గ్రాట్యుటీ చట్టాన్ని అమలుపరిచి చట్టం ప్రకారం గ్రాట్యుటీ చెల్లింపులు చేయాలని డిఎల్ఎస్ఎస్ ద్వారా ఉద్యోగుల జీతాలు చెల్లించాలని సొసైటీ లాభనష్టాల సంబంధం లేకుండా సిబ్బందికి జీతాలు చెల్లించాలని అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని ఐదు లక్షల ఆరోగ్య బీమా కల్పించాలని



సర్వీసులో మరణించిన ఉద్యోగులను ఆదుకోవడానికి రు. 20 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేస్తూ. గత కొంతకాలంగా ప్రభుత్వానికి తమ సమస్యలు తెలియ జేశాం కానీ ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించలేదని తమ న్యాయమైన కోరికలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు చావా ప్రసాద్, అమజాల నాగేశ్వరరావు, పసల పూడి రవికుమార్,బైపిన సాయి రామకృష్ణ, హర్ష వర్ధన్ సహకార సంఘ ఉద్యోగస్తులు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడిల వర్కర్స్ హెల్పర్స్ రిలే నిరాహార దీక్షలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో అంగన్ వాడీలకు వేతనాలు పెంచాలని. మిగిలిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, కనీస వేతనం, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం వద్ద సోమవారం రిలే నిరాహార దీక్షలను సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్ బాబు పూలదండలు వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సుందర్ బాబు మాట్లాడుతూ మన రాష్ట్రంలో పేదగర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్వాడీవర్కర్లు, హెల్పర్లు, మినీవర్కర్లు, అనేక సేవలు అందిస్తున్నారని పెరుగు తున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని అంగన్వాడీలకి వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం చేయాలని 2023 డిశంబర్ లో 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వ హించాము ఆ సమ్మె ముగింపు సంద ర్భంగా 2024 జూలైలో అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని ప్రభుత్వం మినిట్స్ కాపీ ఇచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా అంగన్వాడీల వేతనాలు పెంచాలని అనేకమార్లు ప్రభుత్వానికి విన్నవించాం. అయినా నేటి వరకు అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదు. కనీసం బడ్జెట్ సమావేశాల సందర్భ ంగానైనా అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.ఏపీ అంగ న్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మాణిక్యంబ మాట్లాడుతూ 2024 మార్చిలో అంగన్వాడీలకు గ్రాట్యూటీ




అమలుచేస్తామని జీఓ నెం.8 ఇచ్చారు. అయితే నేటికి సుప్రీంకోర్టు తీర్పుప్రకారం గ్రాట్యూటీ చట్టాన్ని అమలుచేయడానికి గైడ్లైన్స్ రూపొందించ లేదన్నారు. 2025 డిశంబర్ తరువాత కొంతమంది రిటైర్మెంట్ అయ్యారు. కొంతమంది సర్వీసులో ఉండి చనిపోయారు. వారికి ఎటువంటి బెనిఫిట్ అందించలేదని రూరల్లో ఉన్న అంగన్వాడీ వర్కర్లకు సంక్షేమపథకాలు అమలుకావడంలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షులు పి.విజయ కుమారి పి.హెచ్. చిన్న బ్రహ్మమ్మ సి.హెచ్.భవాని బి.గౌతమి జి. సుశీల ఏ.శ్రీదేవి ఎస్కే.మనిషా షరీఫ్ ఎం.ప్రతిష్ఠాపలం ఎం.శాంతకుమారి కే.సుజాత నాయకత్వం ఆధ్వర్యంలో నియోజవర్గంలో 10 సెక్టార్ల నుండి 60 మంది దీక్షలో పాల్గొన్నారు.

# అక్రమంగా ప్రభుత్వ భూముని చిలకలడోన ఎస్సీ కాలనీలో అక్రమ ప్లాట్లను, అక్రమ గుడిసెలను తొలగించాలి డిమాండ్

- కర్నూలు జిల్లా సబ్ కలెక్టర్ కు చిలకలడోన ఎస్సీ కాలనీవాసులు వినతిపత్రం అందజేత

**కర్నూలు జిల్లా ఫిబ్రవరి 23 నీలగిరి వార్త**

మంత్రాలయం మండలం చిలకలడోణ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 164, 164ఏ, 164 బి, 164జు1, 164సి, 164ణ1, మరియు 164 ఈ1ఏలో,165, 166 పూర్తి విస్తీర్ణం ఐదు, నాలుగు ఎకరములు మిగులు భూమి ఉందని కర్నూలు జిల్లా సబ్ కలెక్టర్ వినతి పత్రం నేపాల్, రత్నం, రంగన్న ఆనందు, గాబ్రియేలు రాజు, నాగరాజు, సాల్మను, ఆనందు, తేలన్న ,దేవారం, ప్రకాశం, సమర్పించారు, ప్రభుత్వ భూమిలో సుజానమ్మ వైఫ్ ఆఫ్% కర్రి గుంటప్ప, బుజ్జమ్మ వైఫ్ ఆఫ్%గుంటప్ప ఎరుకల శివమ్మ, వైఫ్ ఆఫ్ ఎరుకల నాగన్న , ఏరుకుల వెంకటేష్ సన్నాఫ్ నాగన్న, కృష్ణ ఎరుకల కృష్ణమూర్తి సన్నాఫ్ నాగన్న, ఎరుకల నాగేంద్రమ్మ మదర్ ఆఫ్ ఎరుకల శివమ్మ, తిక్కయ్య సన్నాఫ్ నారాయణ, అను వారు అక్రమ ప్లాట్లను ఆక్రమించుకొని గుడిసెలు వేసుకున్నారు. కావున వీరి పైన చట్టపరమైన చర్యలు తీసుకొని, అక్రమంగా ప్లాట్లు నిర్మించుకున్న ప్లాట్ ను విచారణ చేసి, స్థలము లేని నిరుపేద కుటుంబాలకు



ఇవ్వాలని కోరుచున్నాము. కావున ఎక్కువగా ప్లాట్లు ఆక్రమించుకున్న వారి నుండి, ప్రభుత్వ ప్లాట్ ని స్వాధీనపరచుకొని, నిరుపేద ప్రజలకు మూడు సెంట్లు ప్లాట్ ఇచ్చి ఇల్లు కట్టించాలని, కోరుచున్నాము. మరియు ఎస్సీ కాలనీలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు స్థలం కేటాయించి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసాదు, మనోహర్, లాజరు ,స్వామి దాసు, కాలేబు తదితరులు పాల్గొన్నారు.

## కోకో పంట పై రైతులకు శిక్షణ కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లుమండలం చిక్కాల గ్రామంలో సోమవారం ఉద్యాన శాఖ అధికారులు రైతులకు కోకో పంట పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఉద్యాన శాఖ అధికారి డి. సుధీర్ కుమార్ మాట్లాడుతూ కోకో పంటలో ఉద్యాన శాఖ ద్వారా కోకో మినిమల్ ప్రాసెసింగ్ యూనిట్లు (ప్లాస్టిక్ ట్రేలు, నల్లబరకాలు, చెక్క ఫెర్మెంటేషన్ బల్ల,)రైతులకు 35% రాయితీ తో ఇవ్వడం జరుగుతుంది, అలాగే ప్రస్తుత వాతావరణం దృశ్య కోకో పాడ్ రాట్ అనే తెగులు వ్యాపించే అవకాశం ఉండడం వలన దీనికి సస్య రక్షణ గా హెక్సకోనజోల్ 5% ఈసీ ఇడ్లీ 2 ఎంఎల్ లీటరు నీటికి , 10 రోజులు తరువాత కర్బెండిజిం + మన్కోజెబ్ 2 గ్రామ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. అలాగే క్యాల్షియం క్లోరైడి 400 గ్రాములు చెట్టుకి అవసరం అని సూచించారు మండేలీజ్ సంస్థ నుండి కె . స్వరూప్ టెక్నికల్ ఆఫీసర్ కోకో బీన్స్ ఫెర్మెంటేషన్ ప్రక్రియ కు నాణ్యమైన ప్రమాణాలు పద్ధతులు పై అవగాహనా కల్పించారు . డిపిఆర్ఓ వినోద్ హాజరు అయ్యి పిఎం ఎఫ్ఎంఈ స్కీమ్ ద్వారా రైతులకు అదనంగా 35% రాయితీ ఉద్యాన శాఖ రాయితీ తో కలిపి పొందవచ్చు అని రైతులు అవగాహన కల్పించారూ. ఈ కార్యక్రమంలో వీరితోపాటు , చాగల్లు మండల వ్యవసాయ అధికారి కే వేణుగోపాలకృష్ణ ,గ్రామ ఉద్యాన సహాయకులు ఎం .ఉదయ్ భాస్కర్ , గ్రామ రైతులు ఉప్పలపాటి రమేష్ , ప్రత్తిపాటి పెద్ద వీర్రాజు, ముల్లపూడి రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.




## కాపు సంఘం అధ్యక్షులు వైసిపి ఇన్చార్జ్ వెంకటరాయుడు ని సత్కరిస్తున్న తోట రామకృష్ణ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గానియమితులైన తోట రామకృష్ణ ఆదివారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కాపు సంఘ అధ్యక్షులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భీమవరం నియోజవర్గ ఇన్చార్జ్ చినిమిల్లి వెంకటరాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసారు. భీమవరం క్యాంప్ కార్యాలయంలో ఇంచార్జి చినిమిల్లి వెంకటరాయుడు కి శాలువా కప్పి జ్ఞాపకను అందచేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. పార్టీ మరింత బలోపే తమయ్యే దిశగా కృషి చేయాలని రామకృష్ణకు ఇంచార్జి చినిమిల్లి వెంకటరాయుడు సూచించారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు ఇంటి వీర్రాజు,కొవ్వూరు నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు కవల నాగేశ్వరావు, పెద్దేవం గ్రామ కమిటీ అధ్యక్షులు బట్టు సుబ్బారావు, తాళ్లపూడి మండలం కాపు సంఘం అధ్యక్షుడు నామా ప్రకాశం పాల్గొన్నారు.

